WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, నవంబర్ 30, 2024 | సంపుటి - 21 | సంచిక 72 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వెనుక వైపున గల ఆసుపత్రుల ముందు నిలిచిఉన్న వాహనాలు

పబ్లిక్ రోడ్డే పార్కింగ్ ప్లేస్

- రోడ్లపైనే ప్రయివేటు ఆసుపత్రుల పార్కింగ్
- కరీంనగర్‌లో నో ట్రాఫిక్ రూల్స్
- నిబంధనలకు నీళ్లు, పట్టించుకోని అధికారులు

కరీంనగర్ లోని పలు ప్రయివేటు ఆసుపత్రుల తీరు అడిగేవారు లేకుంటే అడవంతా మాదే అన్న చందంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు నడుపుతూ ఏకంగా పబ్లిక్ రోడ్లనే తమ పార్కింగ్ స్థలాలుగా మార్చుకున్నారు. ఆసుపత్రి అనుమతుల విషయంలో సంబంధిత అధికారులు,స్థానిక ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణంగా పలువురు భావిస్తున్నారు.

కరీంనగర్ నవంబరు 29(నినాదం):

మల్టీ స్పెషల్,సూపర్ స్పెషల్ అంటూ పెద్ద పెద్ద భవనాల్లో ఆసుపత్రులు న డుపుతూ, నిర్వాహ కులు తగిన పార్కింగ్ స్థలం ఏర్పాటుచేయటంలేదు. పేషెంట్లు, వారికోసం వచ్చే విజి టర్స్ తమ వాహనాలను గత్యంతరంలేక ఆసుపత్రి ముందుగల పబ్లిక్ రోడ్లపై ఇరువైపులా ఉంచుతున్నారు. దీంతో ఆ దారిగుండా వెళ్లే ప్రయాణీకులకు రాకపోకల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మంచిర్యాల చౌరస్తా నుండి సిపి బంగ్లా వైపు, మాతా శిశు సంరక్షణ చౌరస్తానుండి శుభాష్ నగర్ వైపు వెళ్లే రెండు రోడ్లలోగల కొన్ని ఆసుపత్రులు పార్కింగ్ స్థలం లేకుండా నిర్వహించబడుతున్నాయి.దీంతో ఆయా ఆసుపత్రులకు వచ్చే వారు రోడ్లకు ఇరువైపులా వారి వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు.

▸▸తరువాయి 2లో

దివాలా నుంచి దిలాసా..

విద్యుత్ రంగంలో కొత్త విప్లవం

అర కోటి పేద కుటుంబాల్లో గృహజ్యోతి

- ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత కరెంట్
- వ్యవసాయానికి నిరాటంకంగా ఉచిత విద్యుత్
- దేశంలోనే గరిష్ఠ విద్యుత్ డిమాండ్
- విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, పునరుత్పాక విద్యుత్తుపై ఫోకస్

విద్యుత్తు రంగంలో పదేండ్ల విధ్వంసానికి ప్రజా ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. విద్యుత్తు సంస్థల పేరిట రూ.83 వేల కోట్ల అప్పులు చేసి ఆస్తులన్నీ తాకట్టు పెట్టిన దుస్థితి నుంచి తెలంగాణ మళ్లీ తలెత్తుకునే నిర్ణయాలు తీసుకుంది. రైతులకు, నిరుపేదలకు లాభసాటిగా ఉండే పథకాలను కొనసాగిస్తూనే విద్యుత్తు రంగాన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేసింది. ట్రాన్స్కో, జెన్కోతో పాటు డిస్కంలు.. విద్యుత్తు సంస్థన్నింటా దుబారాను తగ్గించి విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం పెంచేందుకు అత్యధిక ప్రాధాన్యమిచ్చింది. భవిష్యత్తు విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో కొత్త పునరుజ్జీవ ఇందన విధానం (రెన్యూ వబుల్ ఎనర్జీ పాలసీ) రూపొందిస్తోంది.

హైదరాబాద్, నవంబరు 29(నినాదం):

దివాళా బాటలో ఉన్న విద్యుత్తు సంస్థలను గాడిలో పెట్టేందుకు తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మక విధానాలు అనుసరించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి భారీ అప్పులు, వేల కోట్ల నష్టాలతో విధ్వంసమైన తీరుపై శ్వేత పత్రం విడుదల చేశారు. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, గతంలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై విచారణకు ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ను ఏర్పాటు చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని నిరాటంకంగా కొనసాగించింది. రైతుల సంక్షేమమే లక్ష్యంగా తొలి ఏడాదిలోనే రూ. 10,444 కోట్లు ఉచిత విద్యుత్తు సబ్సిడీ భారాన్ని భరించింది. దాదాపు 29 లక్షల మంది రైతులు ఉచిత కరెంట్ ద్వారా లబ్ధి పోందారు. 2లో

పోడు పట్టాలకు ధరణి కష్టాలు

- క్రాప్‌లోన్లు ఇవ్వరు.. విరాసత్ చేయరు..
- ఫారెస్ట్ పట్టాలతో ప్రయోజనమేది..?
- పోడు పట్టాలున్నా... ఫలితం సున్నా..
- ధరణిలో ఎంట్రీ లేని ఆర్వోఎఫ్ఆర్ యాక్ట్
- బ్యాంకుల చుట్టూ రైతుల ప్రదక్షణలు
- పెట్టబడుల కోసం గిరిజన రైతుల ఇబ్బందులు

పోడు పట్టాలకు క్రాప్ లోన్లు ఇవ్వడం లేదని బుక్కులు చూపుతున్న గిరిజన రైతులు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

తెలంగాణలో పోడు భూములను నమ్ముకున్న గిరిజన రైతులకు ప్రభుత్వం పట్టాలిచ్చినా వాటి ప్రయోజనాలు మాత్రం అందడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్ట్ భూముల్లో పోడు వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు 2006లో కాంగ్రెస్, 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వాలు వేర్వేరుగా ఆర్ఓఎఫ్ఆర్ యాక్ట్ కింద పట్టాలు ఇచ్చింది. అయితే గిరిజనులకు ప్రభుత్వం పట్టాలిచ్చిన ఆనందం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. పట్టాలు అందించినా ధరణిలో డాటా ఎంట్రీకాక పోవడంతో పట్టాలతో ఫలాలు పొందలేక పోతున్నారు. వ్యవసాయం కోసం అవసరమయ్యే పెట్టుబడులకు పట్టాలు పట్టుకుని బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. బ్యాంకుల్లో క్రాప్‌లోన్లు ఇవ్వకపోవడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో పట్టాలు పొందిన రైతులకు రైతుబంధు, రైతు భీమా మాత్రమే అందుతుండగా మిగతా ప్రయోజనాలకు మాత్రం దూరంగానే ఉన్నారు. ఫారెస్ట్ పట్టాల వివరాలు ధరణి పోర్టల్‌లో నమోదైతేనే క్రాప్‌లోన్లు ఇస్తామని బ్యాంకర్లు చెబుతుండటంతో పంట పెట్టుబడులకు పైసల్లేక వడ్డీలకు తెచ్చుకుంటున్నారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గిరిజన రైతులకు ఆశలు చిగురించాయి. ఈ ప్రభుత్వమైన తమ పట్టాలకు ప్రయోజనం చేకూర్చుతారనే గంపెడాశతో గిరిజనులు ఎదురుచూస్తున్నారు. ▸▸తరువాయి 2లో

పెద్దపులి దాడిలో మహిళ మృతి

ఆసిఫాబాద్ :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో హిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి రది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధువులు ధర్నాకు దిగారు. 2

సహకార సొసైటీలు రెగ్యూలర్ ఉద్యోగులతో పాటు సమానంగా ఐఆర్

యూనివర్సిటీ , ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు వర్తింపు

సమాన మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

మూల వేతనంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, నినాదం: 2లో

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా సహకార సొసైటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ఐఆర్/ మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఐక్యతే మన ఆయుధం

పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం | అందరం ఐక్యంగా ఉండాలి

పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి

పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది

- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ఇది భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది
- పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
- ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు

2

న్యూఢిల్లీ, నవంబర్ 29(నినాదం):

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. ▸▸తరువాయి 2లో

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా.. 9 మంది మృతి

గోండియా:

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా పడటంతో 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రంలోని గోండియా జిల్లాలో చోటు చేసుకుంది. భండారి నుంచి గోండియా వెళుతున్న బస్సుకు కోప్ మారా హైవే వద్ద ఎదురుగా బైక్ వచ్చింది.ఈ బైక్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ బస్సును మరో వైపుకు తిప్పాడు. దీంతో బస్సు బోల్తా పడిరదని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బోస్సు బోల్తా పడిన తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో నిరుపేదలకు ప్రాధాన్యం

దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులకు పెద్దపీట

- పూర్తిస్థాయి సిబ్బందితో గృహ నిర్మాణ శాఖ బలోపేతం
- లబ్ధిదారు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి : సీఎం రేవంత్

హైదరాబాద్, నవంబరు 29(నినాదం):

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు 2లో

తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట

రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబరు 29(నినాదం):

తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. 2లో

యూపీలో దారుణం..

నర్సుపై సామూహిక అత్యాచారం

జలౌన్ : ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు వ్యక్తులు ఓ నర్సుపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.. మరో మరో నలుగురు ఆమెను పట్టుకుని బంధించారు. అనంతరం ఆమెపై కర్రతో దాడి చేశారని, ఆపై ఆమె ప్రైవేట్ పార్ట్స్‌లో కారం పొడి పోసి, కర్రను చొప్పించి 2

ఇందిరమ్మ ఇళ్లలో నిరుపేదలకు తొలి ప్రాధాన్యం

తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరుకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

సహకార సొసైటీలు రెగ్యూలర్ ఉద్యోగులతో పాటు సమానంగా ఐఆర్

ఈ మేరకు మూల వేతనంపై 5 శాతం ఐఆర్ (మధ్యంతర భృతి) మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సొసైటీలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ప్రస్తుతం అందుతున్న మూలధన వేతనంపై 5 శాతం మధ్యంతర భృతి మంజూరు చేస్తూ తెలంగాణ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో.. ఈ రంగంలోని ఉద్యోగులకు పెరిగిన జీతాలు అందుకోనున్నారు. క్రితం ఏడాది అక్టోబర్ లో ప్రభుత్వ ఉద్యోగులు, ఫించన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం మధ్యంతర భృతిని పెంచింది. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఆ నిర్ణయంతో లబ్ధి పొందారు. కాగా.. వారికి సైతం అప్పట్లో 5 శాతమే మధ్యంతర భృతిని అందించారు. ఇప్పుడు.. ప్రజా విజయోత్సవాల నేపథ్యంలో మిగతా ఉద్యోగుల నుంచి వస్తున్న వినతులను పరిగణలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం.. అందరికీ మేలైన నిర్ణయం తీసుకోవాలని భావించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ రంగ ఉద్యోగులకు సైతం మధ్యంతర భృతిని మంజూరు చేస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

పెద్దపులి దాడిలో మహిళ మృతి

తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడిరచారు. గత ఆదివారం కూడా మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ దోబ్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో రెండుఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామసమీపం లో పశువులను మేతకు తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం పులి పశువుల మందపై దాడిచేసింది. పశువుల కాపరి పులిని చూసి భయందోళనకు గురై గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం వారు వచ్చి ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. పులి పశువుల మందైప దాడి చేయడంతో సమీపప్రాంతాల గిరిజన రైతులు భయాందోళకు గురవుతున్నారు.

యూపీలో దారుణం..

తీవ్రంగా దాడిచేసినట్లు బాధితురాలి కుటుంబం పేర్కొంది. ఈ దారుణ ఘటన చురి? పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.. అయితే ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారని పోలీసులు చెబుతున్నారు. ఆమె కొన్ని తీవ్ర ఆరోపణలు చేసిందని, దాని ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చురీ? పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఆమె స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్నట్లు మహిళ భర్త తెలిపారు. ఆమె గురువారం ఉదయం 9 గంటల సమయంలో స్కూటర్‌పై ఆసుపత్రికి వెళ్తుండగా కొంతమంది వ్యక్తులు ఆమెను అడ్డగించి పొలాల్లోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆమె తనకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పిందని.. ఒక వ్యక్తి, అతని మేనల్లుడు.. మరికొందరు ఆమెను కొట్టినట్లు చెప్పిందన్నారు.. నలుగురు వ్యక్తులు ఆమెను పట్టుకొనగా.. ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పిందని తెలిపారు. ఈ ఘటనపై అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (జలాన్) ప్రదీప్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. ఒక మహిళను కొట్టినట్లు సమాచారం అందుకున్న పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లిందన్నారు. మహిళ అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉందన్నారు.. ఆ వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారన్నారు. పోలీసు బృందం ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లిందని.. ఈ క్రమంలో ఆమె కొన్ని తీవ్రమైన ఆరోపణలు చేసిందన్నారు.. ఈ ఘటనపై తాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. అసలు విషయం త్వరలోనే తెలుస్తుందని చెప్పారు.

సిపి బంగ్లా రోడ్ లో....

మాతా శిశు సంరక్షణ కేంద్రం పక్కన గల శుభాష్ నగర్ రోడ్డుపై ఆంబులెన్సు వాహనాలు

పబ్లిక్ రోడ్డే... పార్కింగ్ ప్లేస్

మొదటిపేజీ తరువాయి

ఫలితంగా తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి అటుగా వెళ్లే వారంతా నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదంతా ఏళ్లతరబడిగా ఉన్న బాహాటపు నిత్యదర్శణమే అయినా ట్రాఫిక్ పోలీసులకు గానీ,మున్సిపల్ కార్పోరేషన్ బాధ్యులకు గానీ కనిపించదు.ఎవరి వాటా వారు జేబులో వేసుకోవటమే ఈ పరిస్థితికి అసలు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు.

అసలు కార్పోరేషన్.. కొసరు పోలీసు..

ఇక్కడి ఈ ఆసుపత్రులు సృష్టిస్తున్న ట్రాఫిక్ విధ్వంసానికి నగరపాలక సంస్థ,స్థానిక పోలీసు మొదలగు ఇద్దరూ బాధ్యులుగా ఉన్నారు. ఏదేని ఓ వ్యాపార సంస్థ ప్రారంభానికి ముందు కార్పోరేషన్ నుండి ట్రేడ్ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. సదరు సంస్థ తగిన పార్కింగ్ ప్లేస్ చూపకుండా ఉంటే శానిటరీ విభాగ బాధ్యులు సదరు సంస్థను నిలువరించవచ్చు,కానీ అలాంటి చర్యలేవీ ఇక్కడ జరగటంలేదు. అదే విధంగా ప్రజల రాకపోకలకు అసౌకర్యం కల్గిస్తున్నందుకు గానూ ట్రాఫిక్ పోలీసులు సైతం బాధ్యులపై చర్యలు చేపట్టే అవకాశమూ ఉంటుంది కానీ ఇవేవీ ఇక్కడ జరగటంలేదనేది ఈ రోడ్లపై అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలే చెబుతున్నాయి. కనుక ఇప్పటికైనా ఆయా ఆసుపత్రుల నిర్వహణ పరంగా కార్పోరేషన్ అధికారులు, అక్రమ పార్కింగ్ విషయంలో పోలీసు బాసు దృష్టి సారించి సదరు రోడ్లకు విముక్తి కల్గించాలని స్థానికులు కోరుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు

హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

ఐక్యతే మన ఆయుధం..

పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడిరచగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. ''పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది'' అని ఖర్గే తేల్చి చెప్పారు.''సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుపవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు'' అని ఖర్గే అన్నారు. ''కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి'' అని ఖర్గే సూచించారు.

దివాళా నుంచి దిలాసా

మొదటిపేజీ తరువాయి

గత పదేండ్లలో దాదాపు రూ.20 వేల కరెంటు ఛార్జీల మోత మోసిన ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. కరెంట్ ఛార్జీలను పెంచకుండా రాష్ట్రంలో 1.85 కోట్ల మంది వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసింది. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గృహజ్యోతి పథకాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే వినియోగదారులకు విద్యుత్తు అందిస్తోంది. మార్చి నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 లక్షల కుటుంబాలు జీరో బిల్లులు అందుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలన్నింటికీ ఉచిత విద్యుత్తు అందించే మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 39067 విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్తును అందిస్తోంది. దీనికి ప్రభుత్వం రూ. 101.57కోట్ల సబ్సిడీ విడుదల చేసింది.

రోజువారీ అత్యధిక విద్యుత్తు డిమాండ్లో తెలంగాణ చరిత్రలోనే మొదటిసారిగా పెద్ద రాష్ట్రాలను సైతం అధిగమించింది. గత ఏడాది 2023 ఆగస్టులో గరిష్ఠ విద్యుత్తు డిమాండ్లో ఎనిమిదో ర్యాంకులో ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ ఏడాది అయిదో ర్యాంకుకు చేరింది. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 15,623 మెగావాట్ల ఆల్ టైమ్ హై పీక్ డిమాండ్ విద్యుత్తును సమర్థంగా సరఫరా చేసి కొత్త రికార్డు నెలకొల్పింది.

గత ప్రభుత్వపు అనాలోచిత నిర్ణయాలతో ఏళ్లకేళ్లు ఆలస్యమైన యాదాద్రి థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం పనులను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. మొదటి దశలోని రెండు యూనిట్ల నిర్మాణ పనులు ఇటీవలే పూర్తయ్యాయి. సెప్టెంబర్ 12న యూనిట్ 1, 2 గ్రిడ్కు అనుసంధానం చేశారు. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 800 మెగావాట్ల ఒక యూనిట్లో వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించనున్నారు.

దేశంలోనే వినూత్నంగా మహిళా శక్తి సంఘాల అధ్వర్యంలో 4000 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఒక్కో సంఘం అధ్వర్యంలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో మెగావాట్ ఉత్పత్తి అయ్యేలా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది.
పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన అయిదు గ్రామాల్లో నూటికి నూరు శాతం సౌర విద్యుత్తు వినియోగించే మోడల్ ప్రాజెక్టును చేపట్టింది.

రెప్పపాటు కోత లేకుండా నిరంతరాయంగా విద్యుత్తు అందించేందుకు, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే విద్యుత్తును పునరుద్ధరించేందుకు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వెహికల్స్ ను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలో అవసరమైన చోట్ల 244 కొత్త సబ్ స్టేషన్లను నెలకొల్పుతోంది.

పోడు పట్టాలకు 'ధరణి' కష్టాలు

2006లోనే పోడు భూములకు పట్టాలు

ఏజెన్సీ, అటవీ ప్రాంతాల్లోని గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు 2006లో అప్పటి కాంగ్రెస్ వైఎస్ ప్రభుత్వం పట్టాలు అందజేసింది. మళ్లీ 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు పట్టాలను జారీ చేసింది. అయితే అడవుల ఆక్రమణ చాలా రాష్ట్రాల్లో ఉండటంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2006లో అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చింది. దీన్ని అమలు చేసేందుకు పకడ్బందీగా విధి విధానాలు రూపొందించారు. ఈ చట్టం ప్రకారం 2005 డిసెంబర్ వరకు ఎవరైతే అటవీభూముల్లో వ్యవసాయం చేస్తున్నారో వారందరి దరఖాస్తులు పరిశీలించి పట్టాలు ఇవ్వాలని చట్టం నిర్దేశించింది. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి పల్లెలో గ్రామ సభలు నిర్వహించి అడవుల్లో పోడు చేసుకుని వ్యవసాయం చేస్తున్న తెలంగాణ గిరిజన రైతుల వివరాలు సేకరించి 96 వేల మంది రైతులకు 3.08 లక్షల ఎకరాల అటవీ భూములకు పట్టాలు ఇచ్చారు.

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4లక్షల ఎకరాలకు..

బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత పోడు భూములపై దృష్టిసారించింది. ఎన్నికల ప్రచారంలో పోడు భూములకు పట్టాలు ఇస్తామని అప్పటి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలోని పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన చేసింది. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం గిరిజన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో సుమారు లక్షన్నర గిరిజన రైతులు దరఖాస్తు చేసుకోగా 4లక్షల ఎకరాలకు పోడు భూములకు పట్టాలు అందజేశారు.

ధరణి పోర్టల్‌లో లేక పోవడంతోనే

దశాబ్దాల కాలంగా అనేక అటవీ ప్రాంతాల్లో గిరిజన రైతులు అడవులను పోడు చేసుకుని సాగు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో గత ప్రభుత్వాలు గిరిజన రైతులకు అందించిన పట్టాలు ధరణి పోర్టల్‌లో లేకపోవడంతో అనేక కష్టాలు ఎదురవుతున్నాయి. అయితే ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కూడా పోడు భూములు నిర్ధారణ చేసి రైతులకు యాజమాన్య హక్కులు కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండు విడతల్లో సుమారు 7లక్షల ఎకరాలకు ఆర్ వోఎఫ్ఆర్‌యాక్ట్ కింద పట్టాలు పంపిణీ చేశారు. అయితే పట్టాలు అందించనప్పటికి సాంకేతిక లోపాల కారణంగా దరణిలో ఎంట్రీ చేయలేక పోయారు. దీంతో విరాసత్‌ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఫలితం దక్కడం లేదు.

క్రాప్‌లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ..

గిరిజన రైతులకు పోడు భూములకు పట్టాలిచ్చినా.. బ్యాంకర్లు క్రాప్ లోన్లు ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నారు. ధరణిలో పట్టాదారు పేరు ఎంట్రీ చేయకపోవడంతో రైతులు పంటల సాగు చేసుకునేందుకు క్రాప్‌లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిరిగితే ధరణిలో ఎంట్రీ అయితేనే లోన్లు ఇస్తామంటూ బ్యాంకర్లు ఖరాకండిగా చెబుతున్నారు. దీంతో గిరిజన రైతులు అయోమయంలో పడిపోయారు. ధరణి పోర్టల్‌లో ఎంట్రీ అయిన పట్టాలకే క్రాప్ లోన్లు ఇవ్వాలని ప్రభుత్వం కొత్త రూల్స్ తీసుకొచ్చింది. దీంతో ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇచ్చినా ధరణిలో ఎంట్రీ కాకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

విరాసత్‌కు ఆటంకమే..

దశాబ్దాలుగా పోడు భూములు సాగుచేసుకుంటున్న వారికి వారసత్వంగా వచ్చిన భూములు విరాసత్ కావడం లేదు. తాత ముత్తాతలు సాగు చేసిన భూములకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. అయితే పట్టాదారు మృతి చెందిన అనంతరం వారసులు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేదు. ఈ దరఖాస్తులను అధికారులు వారి వద్ద ఉన్న వివరాలతో సరిచూసి, వారసుల పేర్ల మీద కొత్త పట్టా జారీచేయాలి. కానీ పట్టాదారుల తదనంతరం వారసులకు విరాసత్ చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వం జారీ చేసిన పోడు పట్టాలు విరాసత్‌లు కాక అనేక మంది గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

పోడు పట్టాలకు అప్పు పుడతలేదు..

జరుపుల లక్ష్మి, గిరిజన రైతు, రెడ్డిపల్లి జయశంకర్ భూపాలపల్లి

ఎనకటి నుంచి పోడు ఎవుసం చేసుకుంటానం. పోడు భూములనే నమ్ముకుని బతికెటోళ్లం. గత ఏడాది ప్రభుత్వం మాకు పోడు భూములకు పట్టాలు ఇచ్చింది. కానీ గా పట్టాలు ఎందుకూ పనికి వత్తలేవు. ఎక్కడకు పోయినా పోడు పట్టాలకు పైసా పుడుత లేదు. పెట్టుబడుల కోసం నానా కట్టాలు పడుతున్నం.

విరాసత్ కావడం లేదు..

- అజ్మీరా హరిలాల్, గిరిజన రైతు, రెడ్డిపల్లి జయశంకర్ భూపాలపల్లి

తాత ముత్తాతల కాలం నుంచి పోడు భూముల్లోనే ఎవుసం చేసుకుని బతుకుతానం. పోయినేడు ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చింది. తాతల పేర్లమీద ఉన్న పట్టాలు వారసులమైన మాకు విరాసత్ అవుతలేవు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. అధికారులు మా గోసను పట్టించుకోవాలే.

బ్యాంకులో లోన్లు ఇస్తలేరు..

- అజ్మీరా జగ్గు నాయక్, గిరిజన రైతు, రెడ్డిపల్లి జయశంకర్ భూపాలపల్లి

గత ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చింది. గా పట్టాలను తీసుకుపోయి బ్యాంకుల క్రాప్ లోన్‌లు ఇవ్వమంటే ఇస్తలేరు. ధరణిలో ఎంట్రీ అయితేనే లోన్లు ఇస్తరట, మాకాడ సానా మందికి ధరణి అంటే తెలియదు. రెవెన్యూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నం. మాలోంటల్లకు సాయం చేసి లోన్లు అచ్చేటట్లు చేయాలే.

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ఊపిరితిత్తుల స్ట్రోక్ ఎటాక్

- (పల్మనరీ ఎంబోలిజం)కు గురైన 20ఏళ్ల యువకునికి "పల్మనరీ థ్రోంబెక్టమీ" చికిత్సతో సరికొత్త జీవితాన్నిచ్చిన యశోద హాస్పిటల్స్ వైద్యులు
- కరీంనగర్ జిల్లాకు చెందిన 20ఏళ్ల విద్యార్థికి ఇనారీ మెడికల్ డివైస్‌తో "పల్మనరీ థ్రోంబెక్టమీ" చికిత్స విజయవంతం

హైదరాబాద్, (నినాదం న్యూస్): తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునిక వైద్య విధానాలను అందుబాటులోకి తెచ్చి ఎంతో మంది పేషెంట్ల ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్స్, ఇప్పుడు కరీంనగర్ జిల్లాకు చెందిన 20ఏళ్ల విద్యార్థి మాలి రిషికేష్‌కు గుండె నుండి ఊపిరితిత్తులకు ఆక్సిజన్ లేని రక్తాన్ని తీసుకువెళ్లే రక్త నాళాలు "పల్మనరీ ఆర్టరీ" (పుపుస ధమనుల)లో ఏర్పడ్డ బ్లడ్ క్లాట్స్ వల్ల ఊపిరితిత్తులకు రక్తప్రవాహం ఆగిపోవడంతో "పల్మనరీ ఎంబోలిజం" ఏర్పడి తీవ్రమైన అస్వస్థతతో ప్రాణాపాయ స్థితిలో యశోద హాస్పిటల్‌కు వచ్చిన రిషికేష్‌కు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ"తో బ్లడ్ క్లాట్స్ ని తొలగించి రిషికేష్ కి కొత్త జీవితాన్నిచ్చిన యశోద హాస్పిటల్స్ వైద్యులు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి, మాట్లాడుతూ... పల్మనరీ ఎంబోలిజం అనేది గుండెపోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ లాంటిదే, పల్మనరీ ఎంబోలిజంలో సాధారణంగా కాళ్ల లోతైన సిరలలో ఏర్పడే బ్లడ్ క్లాట్స్(డీప్ వెయిన్ థ్రాంబోసిస్, రక్తప్రవాహం ద్వారా ఊపిరితిత్తులకు ప్రయాణించి, ఊపిరితిత్తుల ధమని అడ్డుకుంటుంది. బ్లడ్ క్లాట్స్ ఊపిరితిత్తుల ధమనులను అడ్డుకోవడం వల్ల గుండె ఆగిపోవడం, పల్మనరీ ఇన్ఫార్క్షన్ (ఊపిరితిత్తుల స్ట్రోక్), గుండె వైఫల్యం, క్రానిక్ థ్రోంబోఎంబాలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ , పల్మనరీ ఎంబోలిజం షాక్ వంటి తీవ్రమైన ప్రాణాపాయ పరిస్థితులకు దారితీయవచ్చు. సరిగ్గా రిషికేష్ విషయంలో ఇదే జరిగింది. లో అభివృద్ధి చేసిన అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా యశోద హాస్పిటల్స్ లో అందుబాటులోకి తేవడం చాలా సంతోషంగా ఉందని, డాక్టర్. పవన్ గోరుకంటి, తెలిపారు. యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్. సి. రఘు, మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లాకు చెందిన 20ఏళ్ల విద్యార్థి రిషికేష్ అక్టోబర్ 28న తీవ్రమైన ఛాతి నొప్పి, ఊపిరి తీసుకోలేని స్థితిలో అత్యంత విషమపరిస్థితిలో వచ్చిన రిషికేష్‌ను అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ కి తరలించి పరీక్షలు చేసిన తరువాత రిషికేష్ తీవ్రమైన పల్మనరీ ఎంబోలిజంతో బాధపడుతున్నట్లు గుర్తించి అదే విషయాన్ని రిషికేష్ కుటుంబసభ్యులకు వివరించి, వారి ఆమోదంతో అత్యాధునిక "పల్మనరీ థ్రోంబెక్టమీ" నిర్వహించి రిషికేష్ ను ప్రాణాపాయస్థితి నుండి కాపాడడం జరిగింది. పల్మనరీ ఎంబోలిజం యొక్క సాంప్రదాయిక చికిత్స, థ్రోంబోలిటిక్స్ అని పిలువబడే బ్లడ్ థిన్నింగ్ మెడికేషన్స్, రక్తం మరింత గడ్డకట్టడాన్ని నిరోధించడానికి, కొత్త గడ్డలు ఏర్పడకుండా నిరోధించడానికి, ఇప్పటికే ఉన్న గడ్డ పెరగకుండా ఆపడానికి సహాయపడుతుంది. అయితే రక్తం గడ్డకట్టడం అది అతుక్కొని గట్టిగా మారే ప్రారంభ దశలో కొన్ని రోజులలో మాత్రమే థ్రోంబోలిటిక్స్ ప్రభావ వంతంగా పనిచేస్తుంది. తీవ్రమైన పల్మనరీ ఎంబోలిజం కేసులలో, సర్జికల్ ఎంబోలెక్టమీ, ఓపెన్ సర్జరీ లేదా పల్మనరీ ధమనుల నుండి నేరుగా గడ్డను తొలగించడానికి ఒక ఇన్వాసివ్ ప్రక్రియ నిర్వహిస్తారు. కానీ ఈ ఇన్వాసివ్ ప్రక్రియలో అధిక సంక్లిష్టతలు ఉన్నందున ఈ శస్త్రచికిత్సను ఎంపిక చేయడం రిస్క్‌లో అభివృద్ధి చేసిన అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" అనేది ఊపిరితిత్తుల నుండి బ్లడ్ క్లాట్స్‌ను తొలగించడం ద్వారా పల్మనరీ ఎంబోలిజం పేషెంట్లకు చికిత్స చేయడంలో సహాయపడే అతితక్కువ ఇన్వాసివ్ ప్రక్రియ. ఇది ప్రస్తుతం గుండెపోటు మరియు బ్రెయిన్ స్ట్రోక్‌కి ఇచ్చే చికిత్సకు సమానంగా ఉంటుంది, ఇది కాథెటర్ ఆధారిత బ్లడ్ క్లాట్ రిమూవల్, అత్యుత్తమ ఫలితాల కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అత్యుతమ హై-ఎండ్ ఇమేజింగ్ టెక్నాలజీ, రిస్క్ స్ట్రాటిఫైయింగ్ టూల్స్ ద్వారా క్లాట్స్ ను గుర్తించడం, హై-రిస్క్ పల్మనరీ ఎంబోలిజం పేషెంట్ల కోసం ఈ అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" ఒక అద్భుత వరం. మెకానికల్ థ్రోంబెక్టమీ ద్వారా ఊపిరితిత్తుల నుండి బ్లడ్ క్లాట్స్‌ను తొలగించడం వలన పేషెంట్ వేగంగా కోలుకోవడం, తక్కువ సమయం, ఆసుపత్రిలో ఉండడం, రక్తస్రావం సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్ అభివృద్ధి వంటి దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయని, డాక్టర్. సి. రఘు, తెలియజేసారు. యశోద హాస్పిటల్ సికింద్రాబాద్‌లోని బహుళ విభాగాల వైద్యులు, డాక్టర్. సి. రఘు, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్. హరి కిషన్ గోనుగుంట్ల, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, డాక్టర్. విక్రమ్ నాయుడు కార్డియో-థొరాసిక్ అనస్తీటిస్ట్, డాక్టర్. హేమలత కార్డియాక్ ఇంటెన్సివిస్ట్ కలిసి టీమ్ లీడ్ చేశారు. యశోద హాస్పిటల్స్ లో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందం 24 గంటల పర్యవేక్షణతో రిషికేష్ చాలా తక్కువ సమయంలో అద్భుతమైన రికవరీ సాధించి కేవలం ఐదు రోజులలో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేయగలిగామని, డాక్టర్. సి. రఘు, తెలిపారు.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పిర్ బిజెపి, బిజెపి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌తోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**, ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (అర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్యం (క్రింద) పద్ద తగువిధముగా నమోదైనది) (ఇక ముందు **"SMHFC"**గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు (పేర్లు క్రింద తెలుపబడినది) అయిన మిమ్మల్ని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనం** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు ఎల్‌సివిఎన్	సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనతా తేది
1	LAN :- 605639511155302 1. మహమ్మద్ అబ్దుల్ వహీద్ తండ్రి హాలీమ్ అబ్దుల్ మహమ్మద్, 2. ఫహీన్ సుల్తానా తండ్రి మన్సూర్ అహ్మద్ మహమ్మద్ 3. ఆయుర్వేద కన్సల్టేషన్ సెంటర్	వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో వరంగల్ సిటీ మరియు జిల్లా, గిర్మాజిపేట్, బారంపేటి వద్ద 134 చ.గ.లు లేదా 112.02 చ.మీ.ల ఒక మొత్తం విస్తీర్ణము నుండి 67 చ.గ.లు లేదా 56/01 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి యొక్క అవిభాజ్యవాటాతో పాటుగా కామన్ ఏరియా మరియు బాల్కనీలు కలిపి 960 చ.అ.ల ఆర్‌సిసి పై కప్పుతో 1వ అంతస్తు కలిపి ఏరియాతో మాత్రమే మరియు ఆర్‌సిసి పై కప్పు కలిగిన 1వ మరియు 2వ అంతస్తు నందు జిడబ్ల్యూఎంసి ఇ.నెం. 9-2-174 (పాతది) కరస్పాండింగ్ న్యూ నెం. 9-2-174/1, 9/197 (పాతది) గల ఒకటి మరియు రెండవ అంతస్తులకు మాత్రమే చెందిన ఆర్‌సిసి పై కప్పు కలిగిన ఇంటికి చెందిన ఆస్తి యావత్తు. సరిహద్దులు: **ఉత్తరం:** భాళీ ప్రదేశము, **దక్షిణం:** భాళీ ప్రదేశము, **తూర్పు:** మెట్లు, **పడమర:** భాళీ ప్రదేశము.	09.09.2024 రూ. 19,88,731/- (రూపాయలు పంతొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఏడు వందల ముప్పై ఒకటి మాత్రమే) మరియు సదరు తేది నాటికి వడ్డీ కలిపి	25.11.2024

ప్రదేశం: వరంగల్, టి.ఎస్.
తేది: 25.11.2024

సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సాయిరాం నగర్ కాలనీ (21458), మారుతీ నగర్ దగ్గర, ఖర్మన్‌ఘాట్, హైదరాబాద్-079

బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ తెలిపిన గడువు మీరిన/ఎన్‌పిఎ బంగారం రుణ ఖాతాలకు సంబంధించి బ్యాంకుకు తనఖాపెట్టిన బంగారు ఆభరణములు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సాయిరాం నగర్ కాలనీ బ్రాంచ్** ఆవరణలో **06.12.2024న ఉ. 11.00** గంటల నుండి **సా. 05.00** గంటల వరకు బహిరంగ వేలములో విక్రయించబడును.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	ఖాతా నెం.	రావలసిన బకాయి	గరిష్ట బరువు	నికర బరువు
తప్పెట సుశీల, ఇం.నెం. 9-3-40/1, మహంకాళమ్మ తోట, చంపాపేట్, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా-500079.	42092 466288	**27.11.2024** నాటికి రూ. **1,86,638/-**	58.40 గ్రాములు	48.00 గ్రాములు

ఆసక్తి గల వ్యక్తులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సాయిరాం నగర్ కాలనీ బ్రాంచ్ (21458)** పేరున తీసిన డిడి/నగదు (తిరిగి ఇవ్వబడును) రూపములో **రూ. 10,000/- బయానాగా** చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. బిడ్డరు తన బిడ్డు మొత్తాన్ని బ్యాంకు ఆమోదించిన వెంటనే డిపాజిట్ చేయవలెను. ఏ కారణము తెలుపకుండా వేలము అంగీకరించు/ తిరస్కరించు/ వాయిదా వేయు/రద్దు చేయు హక్కు బ్యాంకుకు కలదు.

తేది: 29.11.2024, ప్రదేశం: హైదరాబాద్, సం/- బ్రాంచ్ మేనేజర్

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT LB. NAGAR
O.S.No. 531 of 2024

Between:
D. Sarath Babu S/o Late D Gopal Krishna, Aged about: 47 years, Occ: PVT Employee, R/o H.No.B- 1348, S- 7, Near Govt Primary School New Gayathri Nagar, Balapur Mandal NGOS Colony vansthlipuram Ranga Reddy District Telangana State.
...PLAINTIFF
AND
1.The Tahsildar, HAYATNAGAR Mandal, R.R District Telangana State
2. All Concerned. DEFENDANTS

NOTICE
To, ALL CONCERNED
...DEFENDANT No 2

Please take notice that the above Suit filed for Declaring the To declare the Plaintiff is the legal heirs of deceased Dangeti Gopal Krishna and Dangeti Saroja Consequently to declare the Plaintiff as the owner of suit schedule property i.e. H.No B-1348 (MCPL H.No 6-3-1348, in category LIG in phase III in Sy.No 201 in the site Admeasuring 133.33 Sq yards,111.48 sq.mts with plinth area 38.72 sq yards or 32.37 sq.Mts.LIG in phase III in Sy No .201 Vansthlipuram Residential complex situated at NGO'S Colony, Sahebnagar Kalan, Ranga Reddy District. The said suit is posted for your appearance on 20-12-2024 at 10:30 A.M. If any persons have any objection shall appear party in person or through counsel ifdo not appear in person or through their counsel on the said date, the case will be heard and determined in your absence.

SCHEDULE OFPROPERTY
All that part and parcel of H.No B-1348 (MCPL H.No 6-3-1348, in category LIG in phaseIII in Sy.No 201 in the site Admeasuring 133.33 Sq yards,111.48 sq.mts with plinth area 38.72 sq yards or 32.37 sq.Mts.LIG in phase III in Sy No .201 Vansthlipuram Residential com -plex situated at NGO'S Colony, Sahe bnagar Kalan, Ranga Reddy District bounded by; N :ROAD,S : H.No.1349, E : Road W : H.No.1347 L.B.NAGAR

(BY THE ORDER OF THE COURT)
P.BUTCHI BABU
Counsel for the Plaintiffs
Pent House, Ranjit Towers, Opp: Kotak Mahendra Bank, Dilshuknagar, Hyd

గురుకుల పర్యటన అంటే కాంగ్రెస్ వాళ్లకు భయమేస్తుంది

అనవసరంగా ఆరోపణలు చేస్తే మానవతారాయ్ నాలుక చిరేస్తాం ఖబర్దార్ - ఎస్ సి,ఎస్ టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంకటి శేఖర్ స్వీరో

కరీంనగర్, నవంబర్ 29(నినాదం న్యూస్): ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన నిన్నా ఒక మానవత్వం లేని మానవరాయి అనే ఒక పిచ్చి కుక్క చేసిన అణిచిత వ్యక్యలకు నిరసనగా, కరీంనగర్ ముకరంపుర చౌరస్థలో ప్రవైట్ హల్ లో ఎస్సి,ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంకటి శేఖర్ హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక గురుకుల పాఠశాలలు అస్తవ్యస్థకు గురి అవుతున్నాయి అన్నారు. నాయకులు కేసిఆర్ గురుకుల బాట అని 5మందితో ఒక కమిటీ వేసి దానికి ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో కమిటీ నిజ నిర్దనలు చేస్తారు.అ కమిటీ వేసినప్పటి నుండి .కొందరు పే టీమ్ కుక్కలు ప్రవీణ్ కుమార్ పై బురద చాల్లే ప్రయత్నామ్ చేస్తున్నారు. ఆర్ఎస్పి ఒక గొప్ప మహోన్నోతమైన వ్యక్తి అతను ఆలోచన కలిగిన నాయకుడిని అలంటి వ్యక్తిని నోటికొచ్చినట్టు మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. మానవతారయ్‌కి విలువలు లేవు గతంలో ప్రవీణ్ కుమార్ సెక్రటరీగా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలను ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు ప్రవీణ్ కుమార్ సెక్రెటరీ కాకముందుకు ఈ తెలంగాణ రాష్ట్రంలో అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలో చాలా తక్కువగా ఉన్నాయి తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఒప్పించి,మెప్పించి ఏదైతే ఈ వీకర్ సెక్షన్లకు ఎస్సీ ఎస్టీ, గురుకుల హాస్టల్ ఉండేవి అవి సరిపోవటం లేదు వందల నూతన హాస్టల్స్ సాంక్షన్ చేయించారు. గతంలో ఉన్న మెనూ ను మార్పించి పిల్లలకు ఇష్టమైన పద్ధతిలో వారు ఏమి తింటే అది ఇచ్చేలా మెరును కొత్త మెను ను ప్రిపేర్ చేయించి వారి శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతో కృషి చేశారు ఈ ప్రపంచంలో ఆకాశమే హద్దుగా ఎవరికి భయపడొద్దు దేనికి భయపడొద్దు అని కొత్త కొత్త ఆలోచనలు కల్పించి వందల మంది డాక్టర్లను వందల మంది ఇంజనీర్లను వందల మంది బిజినెస్మేన్లను వందల మంది ఎంటర్ప్రైజెస్ ను వందల మంది దాదాపు 50దేశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలు చదివేలా చేశారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు విదేశాలలో చదువుకునేందుకు ఆర్థిక స్తోమత లేని వారికి గవర్నమెంట్ నుంచి విదేశీ విద్య నిధి 20 లక్షలు ఇచ్చే విధంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి పాయిజన్ జరగకుండా క్వాలిటీ ఫుడ్ ఇచ్చే విధంగా నూతన జోనల్ సిస్టం ఏర్పాటు చేసిన నాలుగు జోన్లుగా ఏర్పాటు చేసి ఫుడ్ క్వాలిటీ ఆఫీసర్లను మంచి క్వాలిఫై అయినటువంటి వారిని తీసుకొని మానిటరింగ్ కమిటీలు కూడా వేయించారు, పేరెంట్ కమిటీలు కూడా వేయించారు, పేరెంట్స్ కి, అనేక రకమైన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ కూడా పెట్టి పిల్లలను ఏ విధంగా తీర్చిదిద్దాలని అవగాహన సదస్సులు పెట్టించారు, పిల్లలకు ఎక్కడ కూడా ఫుడ్ పాయిజన్ జరగకుండా క్వాలిటీ ఫుడ్ అందాల చూశారు, ఈ కార్యక్రమంలో శాతవాహన ఇంచార్జి చుక్క శ్రీనివాస్ .బిఆర్ఎస్పి కరీంనగర్ పట్టణ అధ్యక్షులు బొంకూరి మోహన్ ఎస్ఆర్ఆర్ కలశాల అధ్యక్షులు అన్వేష్ .శాతవాహన ప్రెసిడెంట్ కళ్యాణ్ .విద్యార్థి నాయకులూ సోహెల్ .సాధిక్ .మహేశ్వరీ తదితరులు పాల్గొన్నరు.

కేసీఆర్ వల్లే తెలంగాణ..

- మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్
- హన్మకొండలో ఘనంగా దీక్షాదివస్..

వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్) : కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష యావత్ భారత రాజకీయ వ్యవస్థను కుదిపివేసిందని, రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించేలా చేసిందని, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చేలా చేసిందన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ ఆమరణ దీక్ష మైలురాయిగా నిలిచిందని, నవంబర్ 29వ తేదీని తెలంగాణ ప్రజలు మరిచిపోలేని రోజు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంత రావు, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, సతీష్ కుమార్, తాటికొండ రాజయ్య, మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజ్ యాదవ్, నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన జిల్లా విద్యాధికారి

జగిత్యాల, నవంబర్ 29(నినాదం న్యూస్): నూతనంగా జగిత్యాల జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాములు శుక్రవారం కరీంనగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కీ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాములుకు శుభాకాంక్షలు తెలిపారు

రైతు పండగకు విజయవంతం చేయండి

నేడు అమిస్తాపూర్‌కు రైతులకు ఉచిత బస్సు సౌకర్యం

చౌటుప్పల్, నవంబరు29 (నినాదంన్యూస్): తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మకంగా 28,29 ,30 తేదీలలో రైతుల పండ గను వ్యవసాయ ప్రదర్శనల ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తా పూర్‌లో నిర్వహిస్తున్నారు. శనివారం చౌటుప్పల్ నుండి ఉదయం 6గంటలకి బస్టాండ్ దగ్గర నుండి బస్సు బయలు దేరుతుందని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉచితంగా బస్సులో అమిస్తాపూర్ జరిగే వ్యవసాయ ప్రదర్శనశాలను సందర్శించ వచ్చునని తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి రైతు పండుగ మహాసభను అమిస్థాపూర్ నుండి ప్రస్తావిస్తారు. ఈ కార్యక్రమాన్ని కుంట్లగూడెం రైతువేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా (దృశ్య శ్రవణ మాధ్యమం) ప్రజా ప్రతినిధులు, రైతులతో వ్యవసాయానికి సంధించిన పలు అంశాలపై చర్చిస్తారని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న ముల్కనూర్ ఎస్సై

భీమదేవరపల్లి నవంబర్ 29 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం పోలీసులు పట్టు కొని కేసు నమోదు చేశారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన వల్లెపు కిషన్ ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలి స్తూ పట్టుబడినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సాయిబాబు హెచ్చరించారు.

డీఈఓ అశోక్ కుమార్‌పై సిఎం కార్యాలయంలో ఫిర్యాదు

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 29 (నినాదం న్యూస్) : సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ జర్నలిస్టులపై అనుచితంగా వ్యవహరించిన తీరుపై ఆదాబ్ హైదరాబాద్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి శిగ సురేష్ శుక్రవారం సిఎం కార్యాలయం మరియు తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బి వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి ఈ.వి నరసింహ రెడ్డిలకు ఫిర్యాదు చేశాడు. అనుమతులు లేకుండా ముగ్గురు ఉపాధ్యాయులు దేశం దాటి వెళ్లారు అనే వార్త కథనాలను నవంబర్ 25వ తేదీన పత్రికలలో ప్రచురించడం జరిగింది. ఉపాధ్యాయులు దేశం దాటి వెళ్లిన విషయంపై, పలువురు జర్నలిస్టులు 26వ తేదీ సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లి డిఇఓ అశోక్ కుమార్ ను కలిసి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించారు. జర్నలిస్టులపై అకారణంగా మాటల దాడి చేసి, జర్నలిస్టు వృత్తినే కించపరచినట్టు మాట్లాడిన తీరుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ విలేకరులను కించపరుస్తూ మాట్లాడడం బాధాకరమన్నారు. జిల్లాలోని అధికారులను సమాచారం కోరితే సహకరిస్తున్నారని, డీఈఓ మాత్రం తన అహంకారదోరణితో జర్నలిస్టును చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. సమాచారం కోరిన జర్నలిస్టులకు సరైన సమాధానం ఇవ్వకుండా తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అధికారులు స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ - ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ

హైదరాబాద్: తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసిం

తెలంగాణలో మళ్లీ సెంటిమెంట్ రాజకీయం

సంపాదకీయం

అధికారంలో ఉన్నపుడు రాజకీయ పార్టీలకు గతం గుర్తుకు రాదు. పవర్ ఒకసారి చేజారాకే వాటికి తత్వం బోధపడుతుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో నెల కొన్న రాజకీయ పరిస్థితులు అందుకు తాజా ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ప్రస్తుతానికి అటుంచితే...ప్రస్తుతం తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన నాటి టీఆర్ఎస్ ..ప్రస్తుత బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల్లో ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకున్నట్టు లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నెల నాటికి ఏడాది పూర్తవుతుంది. కాబట్టి, తెలంగాణలో సమీపంలో ఎన్నికలు లేవు. మరో నాలుగేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి. కేంద్రం జమిలీ ఎన్నికలు ఆలోచన చేస్తే.. మరో ఐదారు నెలలు ఆలస్యం అవుతుంది. ఎందుకంటే తెలంగాణ ఎన్నికలను లోక్ సభతోనే కలుపుతుంది కానీ ముందే నిర్వహించరు. అయినా రాజకీయాలు మాత్రం వేడి తగ్గడం లేదు. పోటాపోటీగా అధికార విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. తాజాగా సెంటిమెంట్ రాజకీయాలు కూడా ప్రారంభించాయి. తెలంగాణ సాధనలో కీలక ఘట్టం బావించే కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన రోజును 'దీక్షా దివస్'గా బీఆర్ఎస్ పార్టీ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇందులో విశేషం ఏమీ లేదు. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అస్థిత్వమే తెలంగాణ సెంటిమెంట్. దీక్షాదివస్ వెనక ఉన్నది తెలంగాణ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిలించటం మినహా మరొకటి కాదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా దీక్షా దివస్ నిర్వహించేవారు. కానీ అప్పట్లో క్యాడర్ సాదాసీదాగా చేసుకునేది. అధికార పార్టీగా ఉండటంతో అంత ఊపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరంలో ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉండటానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రెడిట్ మొత్తం తనదే అని దీని ద్వారా గులాబీ పార్టీ చెప్పదలుచుకుంది. ఆ పార్టీ నేతల ప్రకటనలను చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలన లోని వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కు ఈ సందర్భం ఒక వేదికైంది. మరోవైపు, తెలంగాణ ఏర్పాటు ఘనత తమదే అని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ ఏర్పాటుపై నాటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన రోజు 2009, డిసెంబర్ 9ని బీఆర్ఎస్ దీక్షా దివస్ కన్నా బలంగా ..ఘనంగా నిర్వహించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. అంటే ఇప్పుడు తెలంగాణలో ఉత్సవాల రాజకీయం జోరుగా నడుస్తోందన్నమాట. చిదంబరం ప్రకటన వెలువడిన రోజును కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన రోజుగా సంబరాలు చేయబోతున్నారు. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించబోతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎట్టి పరిస్థితుల్లోనూ గతంలో బీఆర్ఎస్ ్గ, నైల్ చేసిన విగ్రహం కాదు. అంతే కాదు పాలనలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మూడో తేదీన బహిరంగసభ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. అసలు తెలంగాణ అంటేనే ఓ ఎమోషన్ . పొలిటికల్ గా అది చాలా బలమైన ఆయుధం. ఇప్పుడు రెండు పార్టీలు మళ్లీ ఈ ఆయుధాన్ని తమ వద్దకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని అర్థమవుతోంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా చాలా నష్టపోయామని అనుకుంటున్న టీఆర్ఎస్ మరోసారి పాత చరిష్మాను పొందాలంటే ఉద్యమ గుర్తులన్నీ మళ్లీ ప్రజల ముందు ఉంచాలని అనుకుంటోంది. అందులో భాగమే దీక్షాదివస్. కాంగ్రెస్ కూడా సోనియా గాంధీ అంగీకరించకపోతే అసలు తెలంగాణ వచ్చేదే కాదని తెలంగాణ తల్లి సోనియా అని అంటున్నారు. వీరి పోటాపోటీ రాజకీయం మరోసారి తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది.

ములుగులో ఉద్రిక్తత

బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు

ములుగు : ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడిరది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిరది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు.

రుచులు కాదు పోషకాహారమే ప్రధానం.. !

శారీరక ఆరోగ్యంతోనే మానసిక ఉల్లాసం సిద్ధిస్తుందని మనకు తెలుసు. శారీరక ఆరోగ్య సంరక్షణకు అనేక పద్ధతులను, జీవన విధానాలను అలవర్చుకుంటున్నాం. శారీరక వ్యాయామం, యోగాప్రాణాయామాలను నిత్య దినచర్యల్లో భాగం చేసుకుంటున్నాం. శారీరక మానసిక ఆరోగ్య సిద్ధికి మనం తీసుకునే ఆహారం కూడా ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నాయని తెలుసు కోవాలి. నిత్యం పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో నిరాహార లేదా ఉపవాసాలను దీక్షగా పాటించడం కూడా అంత కన్న ఉత్తమం. మన ఆరోగ్య సౌభాగ్యాలను కాపాడాలనే సదుద్దేశంతో మన సనాతన ధర్మం దేవుడి పూజలో భాగంగా వారానికి కనీసం ఒక రోజు ఉపవాసం లేదా నిరాహార దీక్షలో ఉండేలా సూచించింది. బరువు పెరగడం, జీవనశైలి వ్యాధుల బారిన పడడానికి ప్రధాన కారణాలుగా విచక్షణ మరిచి తిండి తినడం, అదుపు తప్పి ఫాస్ట్ ఫుడ్స్ లేదా జంక్ ఫుడ్స్ తీసుకోవడం లాంటివి దోహదపడుతున్నాయని తెలుసుకోవాలి.

ఆహారపు అలవాట్లే ఆరోగ్య ప్రదాతలు:

బరువును అదుపులో పెట్టుకోవడం, కొవ్వును కరిగించడం, శారీరక ఆరోగ్యానికి పునాదులు వేయడం, ప్రమాదకర ఆహారపు అలవాట్లు లాంటి అంశాల పట్ల అవగాహన కల్పించడానికి మన కర్తవ్యం కావాలి. మూఢనమ్మకాలకు మంగళం పాడుతూ సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యాల పరిరక్షణకు వారానికి ఒక సారి నిరాహార లేదా ఉపవాసాలను పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శరీర సానుకూలత (బాడీ పాసిటివిటి) సూత్రాలు, పరిమిత ఆహారం తీసుకునే నియమాలను పాటించడం మన జీవనశైలిలా భాగం చేసుకోవాలి. "అసబద్ధ ఆహారపు అలవాట్ల కట్టడితో నిన్ను నువ్వు కాపాడుకోవడం" అనబడే అంశాన్ని గుర్తుంచుకోవాలి. ఉపవాస దీక్షలతో పలు వ్యాధులు కట్టడి చేయబడి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ వేదిక ఉపయుక్తం అవుతున్నది.

ప్రతికూల ఆహార అలవాట్లు విషతుల్యం:

విచక్షణారహిత ఆహారపు అలవాట్లు విషతుల్యమని, మనం తీసుకునే ఆహారమే మనకు ఆరోగ్య ప్రదాతలని, కృత్రిమ అందాల వేటలలో అసంబద్ధ ఆహారపు అలవాట్ల చేసుకోవడం లాంటి విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలి. మనం తిన్న ఆహారం మనకు అవసర శక్తిని, చైతన్యాన్ని, పోషకాలను అందించాలి. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే, మన ఆరోగ్యం మన కంచంలోనే" అనే నినాదాలను నిత్యం స్మరణ చేసుకోవాలి. 'పరిపూర్ణ ఆరోగ్య సిద్ధికి పరిమిత సమతుల ఆహారం' అనే సూక్తిని సదా గుర్తుంచుకోవాలి. "నిన్ను నువ్వు ప్రేమించడం అంటే ఏం తినాలి, ఎంత తినాలి, ఎప్పుడు తినాలి, ఎప్పుడు మానాలి" అనే విషయాలను అర్థం చేసుకొని ఆచరించడమే. ఆహారపు అలవాట్లు అదుపు తప్పితే స్థూలకాయం, రోగాలకు ఆహ్వానం, సైజ్ పెరిగి ఆత్మన్యూనత లాంటి అనారోగ్యాలు మనల్ని ఆక్రమిస్తాయి. అసంబద్ధ ఆహారపు రుచులకు లొంగితే మన శరీరం అనారోగ్యాల బారిన పడుతుంది.

నిరాహార లేదా ఉపవాసాల ప్రయోజనాలు:

మన ఇంట్లో పిల్లలకు, యువతకు సరైన ఆహారపు అలవాట్లను అందించడం పెద్దల కనీస బాధ్యత. అసాధారణ, ప్రతికూల శరీర మార్పులకు పునాది మనం నిత్యం తీసుకునే ఆహారమే అని గమనిస్తూ నిరాహార లేదా ఉపవాస క్రమశిక్షణలు పాటిస్తూ మన ఆరోగ్య పరిరక్షణకు బాటలు వేసుకుందాం. క్రమశిక్షణతో ఉపవాసాలు పాటిస్తే గ్లూకోజ్ నియంత్రణ, ఇన్సులిన్ అదుపు, జీవక్రియ ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, బరువు అదుపు, దీర్ఘాయువు, మెదడు ఆరోగ్యం, వాపులు తగ్గడం, హార్మోన్ నియంత్రణ, బిపీ అదుపు, చెడు కొలెస్టరాల్ స్థాయి తగ్గుదల, ఒత్తిడి నియంత్రణ, వృద్ధాప్య నియంత్రణ, క్యాన్సర్ కట్టడి, సానుకూల జీర్ణ క్రియ, థైరాయిడ్ రుగ్మతల కట్టడి, సరళ సుస్థిర జీవన యాత్రలు లాంటి ప్రయోజనాలు కలుగుతాయి.

ఎప్పుడూ తింటేనే కాదు ఉపవాసం ఉంటే కూడా ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం, పరిమిత మోతాదులో పోషకాహారం మాత్రమే తీసుకుందాం. క్రమం తప్పకుండా ఉపవాసాలు పాటిస్తూ మన శరీరానికి ఉపశమనం, విశ్రాంతులను బహుకరిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పేదల బియ్యం స్మగ్లింగ్ కేంద్రంగా కాకినాడ

కాకినాడ ఓడ రేవు నుంచి బుధవారం పెద్దమొత్తంలో పేదల రేషన్ బియ్యం తరలింపు వ్యవహారం అలజడి రేపింది. యాంకరేజీ పోర్ట్ నుంచి పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధమైన స్టెల్లా ఎల్ నౌకలో 640 టన్నుల బియ్యంతో పాటు అదే పోర్టులో మరో నౌకలోకి బియ్యం ఎక్కించేందుకు వెళ్తున్న బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గుర్తించారు. మొత్తంగా ఆ బియ్యం విలువ 6 కోట్ల 64 లక్షల 60 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే బియ్యం (పీడీఎస్) అడ్డదారిన కాకినాడ పోర్టు ద్వారా తరలిపోతోందని జిల్లా కలెక్టర్‌కు పక్కాగా సమాచారం వచ్చింది. వెంటనే ఆయన బార్జ్‌లు నిలిపే ప్రాంతం నుంచి పోలీస్, పోర్ట్, మెరైన్, రెవెన్యూ పౌర సరఫరాల బృందంతో కలిసి ఐదు నాటికల్ మైళ్ల (సుమారు తొమ్మిది కిలోమీటర్ల) దూరం సముద్రంలో ప్రయాణించి స్టెల్లా ఎల్ నౌక వద్దకు చేరుకున్నారు. ఆ నౌక పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. సుమారు 52 వేల టన్నుల సామర్థ్యం ఉన్న ఈ నౌకలో 38 వేల టన్నుల బియ్యం లోడ్ కాగా అందులో 640 టన్నులు పీడీఎస్ బియ్యం అని గుర్తించారు. నౌకలోని ఐదు కంపార్ట్‌మెంట్లలో ఉన్న బియ్యం నమూనాలను అక్కడికక్కడే రసాయనాలతో పరీక్షించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు నెలల కిందట జరిపిన తనిఖీల్లో సీజ్ చేసిన బియ్యాన్ని ఇటీవల బ్యాంకు గ్యారెంటీతో విడుదల చేశారు. ఇప్పుడు పట్టుకున్న బియ్యం నిల్వలు అప్పటివేనా? లేదా లెక్కలోకి ఎక్కని వేరే నిల్వలా? అనే దానిని అధికారులు పరిశీలిస్తున్నారు. నౌకలో ఉన్న 640 టన్నుల బియ్యానికి సంబంధించి 22 ఎగుమతి కంపెనీల రశీదులు ఉన్నాయి. బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యం మరో రెండు కంపెనీలకు చెందినదిగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే, పట్టుబడిన బియ్యం ఇంకా సీజ్ చేయలేదు. ఆ బియ్యం రశీదులు తనిఖీ చేస్తున్నారు. తనిఖీలు పూర్తయ్యాక నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు. పేదల బియ్యం స్మగ్లింగ్‌కు కాకినాడ కేంద్రంగా మారినట్లు తమ ప్రభుత్వం మొదట్లోనే గుర్తించింది. అందుకే అక్కడి బియ్యం రవాణా కార్యకలాపాలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బియ్యం విషయం తెలపగానే స్పష్టమైన ఆదేశాలు చ్చారు. కాకినాడ పోర్టులో ఇకపై కూడా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని మంత్రి నాదెళ్ల మనోహర్ అంటున్నారు. కాగా, చిన్న జలమార్గంలోనే ఓ బార్జ్ ఉంచి.. అక్కడి నుంచే బియ్యం బస్తాలు లోడ్ చేసి షిప్ వద్దకు తీసుకెళ్తున్నారు. పోర్టు నుంచి లోడిరగ్ జరగడం లేదు. అంటే, గతంలో ఏ స్థాయిలో బియ్యం అక్రమ రవాణా జరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం అంటోంది. బియ్యం స్మగ్లింగ్‌పై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ప్రకటించింది.

దుబాయ్ లా భారత్‌లో టాక్స్ ఫ్రీ స్టేట్

కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా పన్ను విధానంలో మార్పులు చేయలేదు. అయితే కొత్త పన్ను విధానంలో మాత్రం.. కీలక మార్పులు చేస్తోంది. ఇటీవల స్టాండర్డ్ డిడక్షన్ కూడా పెంచింది. ఇదే సమయంలో పన్ను శ్లాబుల్ని కూడా సవరించింది. మరింత సరళీకృతం చేసింది. దీంతో మధ్య తరగతి ప్రజలకు, మధ్య ఆదాయ వర్గానికి ఉపశమనం కలిగింది. మన దేశంలో నిర్దిష్ట పరిమితికి మించి సంపాదించే డబ్బుపై ప్రభుత్వానికి ఇన్‌కంటాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ఇక ఎంత ఆదాయంపై టాక్స్ ఎంత కట్టాలి అనేది .. ఆయా టాక్స్ శ్లాబులపై ఆధారపడి ఉంటుంది. పాత పన్ను విధానంలో.. కొన్ని టాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్లతో పన్ను మినహాయింపులు పొందొచ్చు. రపంచంలోనే అత్యంత ధనిక నగరాల్లో ముందు వరుసలో ఉన్న దుబాయ్‌లో టాక్స్ ఉండదన్న సంగతి తెలిసిందే. ఇక మన దేశంలో కూడా ఇలాంటి ఒక రాష్ట్రం ఉంది. సిక్కిం రాష్ట్ర ప్రజలు.. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పన్ను కట్టాల్సిన పని లేదు. వీరికి టాక్స్ పేమెంట్స్ నుంచి మినహాయింపు ఉంది. మన దేశంలో అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం కూడా ఇదే. భారత్‌లో 22వ రాష్ట్రంగా గతంలో విలీనమైంది. 1975లో ప్రత్యేకంగా ఒక రెఫరెండం నిర్వహించి మరీ సిక్కింను దేశంలో విలీనం చేశారు. అప్పుడే సిక్కింను పరిపాలిస్తున్న రాజు.. విలీనం కోసం ఒక షరతు పెట్టారు. ఇప్పటివరకు అంటే 1975కు ముందు పన్ను చెల్లింపుల్లో తాము ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటిస్తున్నామో.. విలీనం అయిన తర్వాత కూడా అలాగే ఉండాలని సూచించారు. అంటే.. ఒక ప్రత్యేక హోదా కిందే దేశంలో విలీనానికి ఒప్పుకుంది. 1975కు ముందు నుంచే సిక్కిం.. తమ సొంత పన్ను చట్టం` 1948 అనుసరిస్తూ వస్తుంది. దీని ప్రకారమే కేంద్రానికి వీరు పన్ను చెల్లించరు. 2008లో మాత్రం కేంద్రం.. సిక్కింలో ఉన్న ఇన్‌కంటాక్స్ యాక్ట్‌ను రద్దు చేసింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆర్టికల్ 371 (ఎఫ్) విధించింది. టాక్స్ పేమెంట్స్ కోసం కొత్తగా సెక్షన్ 10 (26 ఏఏఏ) తెచ్చింది. దీని ప్రకారం కూడా.. సిక్కింలోని 94 శాతం జనం పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపులు పొందుతున్నారు. ఈ సెక్షన్ ప్రకారం.. ఇతర ప్రాంతాల నుంచి స్వీకరించే డివిడెండ్లు, సెక్యూరిటీలపై కూడా వడ్డీల వంటి విషయంలో సిక్కిం ప్రజలు టాక్స్ బెనిఫిట్స్ పొందుతున్నారు. సిక్కింతో పాటుగా.. ఇతర ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మణిపుర్, నాగాలాండ్, అసోం, అరుణాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లద్దాఖ్ వంటి ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్ తెగల ప్రజలకు కూడా పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపు ఉంది. సెక్షన్ 10(26) ప్రకారం కొన్ని ప్రత్యేక ప్రాంతాల ప్రజలకు ఈ టాక్స్ వర్తించదు.

పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్, : బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండిరటిని హైకోర్టు కొట్టేసింది. ఒక కేసును మాత్రం కొట్టివేయకుండా వదిలేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

శివ పూజకు ఉద్దిష్టమైనది మాస శివరాత్రి

మాస శివ రాత్రి ప్రతి నెలా వచ్చే శివుని పండుగ. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా కృష్ణ పక్షం చతుర్దశి నాడు ఆ భోళా శంకరుని ఉద్దేశించి చేసుకునే పూజ. ఈ రోజున ఉపవాసం, ప్రదక్షిణాలు ప్రత్యేకముగా, విశిష్టముగా ఉంటాయి. చంద్రమా మనసో జాతః అని పెద్దలు చెపుతూ ఉంటారు. అంటే చంద్రుడు మన మనస్సుకు కారకుడు. చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడు కేతువు ప్రభావము ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆ చంద్రుడిని తల పైన పెట్టుకున్న చంద్రశేఖరుని శరణు వేడడం సదాచారం. ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మహా మంత్రం యజుర్వేదం రుద్రాధ్యాయం లోనిది. 'న, మ, శి, వ, య. మంత్రం' 'ఓం' కారంతో ప్రారంభం అవుతుంది. ఓం... మహాబీజాక్షరం. 'న' అనేది భగవంతునిలోని కాంతిని తెలియ చేస్తున్న ఈ పంచాక్షరాలను పంచభూతాలు అని కూడా అంటారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు నిర్వచనం చెప్పారు. ఈ మంత్రోచ్చారణ పంచ భూతాల సంబంధంగా చెపుతారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు వివరణ ఇచ్చారు. మానవ శరీరం పంచభూతాత్మకం. నమశ్శివాయ అనే అయిదు అక్షరాలను పలికినప్పుడు పంచ భూతాలతో నిండిన శరీరం శుభ్రమవుతుంది. ఒక్కో అక్షరం ఒక్కో భూతాన్ని శుభ్రం చేస్తుంది. 'న' భూమికి సంబంధించిన భాగాలను, 'మ' నీటికి సంబంధించిన భాగాలను, 'శి' అగ్నికి సంబంధించిన భాగాలను, 'వ' గాలికి సంబంధించిన భాగాలను, 'య' ఆకాశానికి సంబంధించిన భాగాలను పరిశుభ్రం చేస్తాయి. భోళా శంకరుడు అభిషేక ప్రియుడు నాలుగు చుక్కల నీరు పోసి, మూడు దళాలు ఉన్న బిల్వ దళం మనసారా పెడితే సంతోషించి వరాలనిచ్చే వరదుడు. శివభక్తుడైన సౌనంద గణేశ ముని ఒకసారి యమ లోకానికి వెళ్లగా యమధర్మరాజు ఆయనను సత్కరించి, వచ్చిన కారణమేమిటని అడిగాడు. తాను యమలోకం లోని విశేషాలను చూడడానికి వచ్చినట్లు ముని చెప్పారు. దీంతో తన లోకంలో నరక యాతనలు అనుభవిస్తున్న పాపాత్ములను యముడు ఆ మునికి చూపించాడు. వారి పరిస్థితికి జాలిపడిన ఆ మహర్షి.. ఓ జనులారా! ఇది 'ఓం నమశ్శివాయ' అనే మంత్రం దీనిని ఉచ్చరిస్తే మీ యాతనలు పటాపంచ లవుతాయని తెలిపారు. ముని చెప్పగా వారంతా పంచాక్షరిని జపించారు. దీంతో వారికి నరక విముక్తి లభించి, అంతా కైలాసం చేరుకున్నారట. అధికార గర్వముతో దుర్వాస మహర్షిని అవమానించిన దేవేంద్రుడు ఆ మహానుభావుని శాప కారణంగా తన సమస్త సంపదలు సముద్రం పాలు అవ్వడం చూస్తూ ఉండి పోయాడు. మందర పర్వతమును కవ్వముగా, వాసుకిని తాడుగా చేసుకుని క్షీర సాగరమును మధించినప్పుడు ముందుగా లోకాలన్నిటినీ భస్మం చేస్తుందా అని అనిపించేలా ఉగ్రతతో హాలాహలం పుట్టింది. అమ్మవారి అనుమతి తీసుకుని ఆ లోకాధారుడు ఆ కాలకూట విషయాన్ని తాను స్వీకరించి లోకాలను కాపాడాడు. క్షీర సాగర మధనం మరలా కొనసాగేలా చూసాడు. తన లోపల ఉన్న లోకాలకు కష్టం కలగకుండా గొంతులోనే నిలుపుకుని శ్రీకంఠుడు, గరళకంఠుడు, నీల కంఠుడు అయ్యాడు. శివుడికి ఈ రోజును ప్రీతి పాత్రమైన రోజున శివుడికి అభిషేకాలు, పూజలు చేయడం వలన కోరిన కోర్కెలు నెరవేరుతాయి అని ప్రతీతి. శివరాత్రి అనగా శివుని జన్మదినం (లింగోద్భవం) అని అర్థం. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా జరుపుకునేదే మాస శివరాత్రి. మహాశివుడు లయ కారకుడు. లయానికి (మృత్యువునకు) కారకుడు కేతువు. అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి సమయంలో చంద్రుడు క్షీణించి ఉంటాడు. చంద్రమా మనసో జాతః అనే సిద్ధాంతము ప్రకారము చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడూ జీవులపై ఈ కేతు ప్రభావము ఉండటము వలన వారి వారి ఆహారపు అలవాట్లపై ప్రభావము చూపడం వలన జీర్ణశక్తి మందగిస్తుంది. తద్వారా మనస్సు ప్రభావిత మవుతుంది. మాస శివరాత్రి నాడు ఉపవాసము ఉండి, వీలైతే శివాలయ దర్శనం చేసుకొని, శక్తి మేర 3, 5, 11, 18, 21, 54, 108 ఇలా ప్రదక్షిణలు చేయవచ్చు. అదేవిధంగా ఆరోజు ప్రదోష వేళ శివునకు మారేడు దళములతో లేదా కనీసము గంగా జలముతో అభిషేకాది అర్చనలు చేయడము మంచిది. ఇవేమీ చేయడానికి అవకాశములేని వారు, ఆరోగ్యవంతులు, అలాగే గృహములో అశౌచ దోషము లేనివారు ఈ రోజు ఉపవాసము ఉండడం చేయాలి. శివనామ స్మరణ చేస్తూ సాయంకాలం ప్రదోష సమయంలో శివునికి అభిషేకం చేయాలి. అభిషేకానంతరం, బిల్వాష్టోత్తరం చెపుతూ బిల్వ దళాలను శివునికి అర్పించాలి. కనీసం ఉపవాసం ఉండి, సాయం కాలం శివాలయానికి వెళ్ళి దీపారాధన చేసి పంచాక్షరీ మంత్రమైన ఓం నమః శివాయను జపించడం కూడా మంచిది. పన్నెండు మాస శివరాత్రులలో ఏ శివరాత్రికైనా సత్కర్మలు చేయడం వల్ల సత్ఫలితాలు పొందుతారు.

రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

నేడు అనంతపురం జిల్లాలో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన

అనంతపురం, నవంబర్ 29 (నినాదం న్యూస్) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా బొమ్మనహాల్ మండలం నేమకల్లు ఇందిరమ్మ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్వయంగా ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీలో భాగస్వాములవుతున్నారు. రచ్చబండ తరహాలో నేమకల్లు గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి సమావేశమౌతారు. శనివారం ఉదయం 11 గంటలకు: తాడేపల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన విజయవాడ విమానాశ్రయానికి బయలుదేరుతారు. 11.40: విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 12.25 గంటలకు బెంగళూరు విమానాశ్రయానికి చేరుకుంటారు. 12.45: బెంగళూరు



విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో నేమకల్లు

హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.45 గంటల నుంచి 12.50 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకూ విశ్రాంతి తీసుకుంటారు. 1.20 గంటలకు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 1.25 గంటలకు నేమకల్లు ఇందిరమ్మ కాలనీకి చేరుకుంటారు. 1.25 గంటల నుంచి 1.55 గంటల వరకూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. 1.55 గంటల నుంచి 2.00 గంటల వరకూ నేమకల్లులోని ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. ఆ తరువాత 3.05 గంటల వరకూ స్థానిక ప్రజలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.10 గంటలకు నేమకల్లు హెలిప్యాడ్‌కు చేరుకొని 3.15 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 3.45 గంటలకు హెలిక్యాప్టర్‌లో బెంగళూరుకు బయలుదేరుతారు.

కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తాం

- అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదు
- డిప్యూటీ సీఎంగా ఉన్న నాకే సహకరించడం లేదు
- కేంద్రానికి లేఖ రాస్తా : పవన్ కల్యాణ్ ఆగ్రహం
- యాంకరేజ్ పోర్టులో పర్యటించిన పవన్ కల్యాణ్

అమరావతి, నవంబర్ 29 (నినాదం న్యూస్) : కాకినాడ యాంకరేజ్ పోర్టు అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని ముఠాలు రేషన్ బియ్యం సహా పలు రకాల వస్తువులను ఓడలో విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ రెండు రోజుల క్రితం సముద్రంలో బియ్యంలోడ్ వెళ్తున్న ఓడను ఛేజ్ చేశారు. సినీఫక్కీలో సముద్రంలోనే ఓడను నిలిపివేసి తనిఖీలు చేశారు. 5 కంటైనర్లలో విదేశాలకు తరలిస్తోన్న 38వేల టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఓడను కస్టమ్స్ అధికారుల బోట్లకు కట్టేసి కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి దర్యాప్తు చేస్తున్నారు. ఓడలో భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడ్డ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి బోటులో సముద్రం లోపలికి వెళ్లారు. కలెక్టర్ షాన్ మోహన్ పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. యాంకరేజ్ పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు పవన్ కల్యాణ్. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకి సైతం పవన్ కల్యాణ్ చురకలు అంటించారు. పోర్టులో అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అధికారుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన తనకు అధికారులు సరిగా సహకరించలేదన్నారు పవన్ కల్యాణ్. బియ్యం అక్రమ రవాణా ముఠా వేళ్లూనుకుపోయినట్టు కనిపిస్తుందన్నారు. కాకినాడ తీరంలో భద్రత పేలవంగా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. భద్రతపై కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.. అధికారుల పేర్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు.. కాకినాడ పోర్టు స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని.. స్మగ్లింగ్ అనేది కేవలం బియ్యంతో ఆగదంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వంద కిలోల %%=%ణశ% తీసుకొస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను కాకినాడకు వస్తానంటే రావొద్దని కొందరు మెసేజ్‌లు చేశారని.. మంత్రి చెప్పినా చర్యలు చేపట్టడంలేదంటూ అధికారులపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తనకే అధికారులు సహకరించడం లేదన్నారు.. ఏపీ గంజాయికి అడ్డాగా మారిందంటూ ఫైర్ అయ్యారు.. రూపాయి పెట్టుబడి లేకుండా రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఆఫ్రికా దేశాల్లో కిలో 70కి అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తోన్న వారిపై చర్యలు తప్పవన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ వల్లే కాకినాడ పోర్టుకు చెడ్డపేరు వచ్చిందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు.

ఏపీలో ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్

- ఏసీ బస్సు సర్వీసులలో టిక్కెట్ ఛార్జీలు తగ్గింపు..!

అమరావతి, నవంబర్ 29 (నినాదం న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో రాత్రివేళ్లలో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతుండడంతో, బస్సు ప్రయాణికులపై ఆ ఎఫెక్ట్ చూపుతుంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఇప్పుడు ఏపీ బస్సులు ఎక్కేందుకు జంకుతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సు సర్వీసులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సీట్లు ఫుల్ కాకుండానే అలాగే వెళ్లాల్సివస్తోంది..! ఆర్టీసీపై శీతాకాలం ప్రభావం చూపుతోంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతూ ఉండడంతో బస్సు ప్రయాణాలపై ఆ ప్రభావం చూపుతోంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఏసీ బస్సులను ఎక్కేందుకు హడలిపోతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ సర్వీస్ బస్సుల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. సీట్లు పూర్తిగా నిండకుండానే అలాగే వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో ఆర్టీసీ నష్టాలను నివారించాలని, ప్రయాణికులను ఆకర్షించేందుకు నెల రోజుల పాటు ఏసీ బస్సుల్లో ఛార్జీలను 10 నుంచి 20 శాతం తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయాణికులకు లబ్ది చేకూరుతున్న దృష్ట్యా బస్సుల్లో సీట్లు నిండటం సహా ఆదరణ పెరిగేందుకు ఉపకరిస్తుందని అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఉష్ణోగ్రతలు ఆంధ్రప్రదేశ్‌లో రోజు రోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయి. రాత్రివేళల్లో కొన్ని ప్రాంతాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీని ప్రభావంతో చలి విజృంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆర్టీసీ పైనా దీని ప్రభావం పడిరది. చలి విపరీతంగా పెరగడంతో పలు రూట్లలో ఆర్టీసీ ఏసీ బస్సులు ఎక్కే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. దీంతో ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రద్దీ తక్కువగా ఉన్న రూట్లలో పలు ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఏసీ బస్సుల్లో సీట్ల ఖాళీలను బట్టి 10 నుంచి 20 శాతం ఛార్జీ తగ్గించాలని ఆర్టీసీ ఆదేశాలు జారీ చేసింది. బస్సుల్లో నిండిన సీట్ల సంఖ్యను బట్టి ఛార్జీలను డిసెంబర్ నెలకు మాత్రమే వర్తించేలా ఛార్జీలు తగ్గించాలని ఆర్టీసీ ఆదేశించింది.ఏ ఏ రూట్లలో ఏ బస్సుల్లో ఛార్జీలు తగ్గించాలనే నిర్ణయాన్ని జిల్లా ఇన్ చార్జీగా ఉన్న డీపీటీవోలకు అప్పగించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ ఆయా జిల్లాల డీపీటీవోలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు మధ్య నడిచే ఏసీ బస్సుల్లో చార్జీలను తగ్గిస్తూ ఎన్టీఆర్ జిల్లా డీపీటీవో ఎం. యేసుదానం ఆదేశాలు జారీ చేశారు. ఆది, శుక్రవారాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఏసీ బస్సుల్లో ఛార్జీలు తగ్గిస్తున్నట్లు తెలిపారు. తగ్గించిన చార్జీలు డిసెంబర్ 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ హైదరాబాద్ మధ్య తిరిగే డాల్ఫిన్ క్రూయిజ్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జీ 10 శాతం తగ్గించారు. ఆదివారం నాడు హైదరాబాద్‌కు, శుక్రవారం నాడు విజయవాడకు వెళ్లే రూటులో చార్జీ తగ్గింపు లేదని తెలిపారు.. అదే విధంగా విజయవాడ బెంగళూరు మధ్య తిరిగే వెన్నెల స్లీపర్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జీ 20 శాతం తగ్గించారు. విజయవాడ బెంగళూరు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సుల్లో చార్జీ రూ. 2,170 రూపాయల నుంచి రూ. 1,770 రూపాయలకు తగ్గించారు. విజయవాడ– బెంగళూరు మధ్య అమరావతి ఏసీ బస్సుల్లో చార్జీ రూ. 1,870 రూపాయలు ఉండగా దాన్ని రూ. 1,530 రూపాయలకు తగ్గించారు. ఈ రూట్లో ఆదివారం బెంగళూరు కు, శుక్రవారం విజయవాడ కు వెళ్లే ప్రయాణికులకు చార్జీ తగ్గింపు లేదని అధికారులు తెలిపారు. విజయవాడ విశాఖపట్నం మధ్య నడిచే అన్ని అమరావతి ఏసీ బస్సుల్లో చార్జీ 10శాతం తగ్గించారు. విజయవాడ –విశాఖ –అమరావతి బస్సుల్లో చార్జీ రూ.1,070 రూపాయల నుంచి రూ. 970 రూపాయలకు తగ్గించారు. రాను పోను టికెట్లు ఒకేసారి రిజర్వు చేసుకున్న వారికి ఛార్జీలో 10 శాతం రాయితీ వర్తింపజేయనున్నట్లు ఆర్టీసీ తెలిపింది. ప్రయాణికులు సదావకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నెలాఖరు వరకు ఛార్జీలు తగ్గింపు వర్తింపజేయాలని ఆదేశించారు. బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో తక్కువగా ఉంటే చార్జీపై తగ్గింపు ఇచ్చే గడువును మరికొన్ని రోజులు పెంచే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ అనంతరం బస్సుల్లో రద్దీ పెరిగితే ఛార్జీల తగ్గింపును తీసివేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 29 (నినాదం న్యూస్) : వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో భాస్కర్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీచేస్తూ... తదుపరి విచారణ మార్చికి వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును సీబీఐ విచారిస్తోంది. దాదాపు హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరనే దానిపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ హత్య చేసిందేవరో కోర్టు తుది తీర్పు

తర్వాతనే తేలనుంది. సీబీఐ సుదీర్ఘకాలంగా కేసును విచారిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గింది. వాస్తవానికి వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించినా.. కుదరలేదు. చివరికి తెలంగాణ హైకోర్టులో ఆయన ముందస్తు బెయిల్ పొందడంతో అవినాష్ అరెస్ట్ విషయం వెనక్కి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా.. వివేకానంద రెడ్డి హత్య ఎందుకు జరిగింది.. ఈ హత్యలో ఎవరు పాత్రదారులు.. ఎవరు సూత్రదారులు అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు విచారణ పూర్తి చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తర్వాత.. న్యాయస్థానం తీర్పు తర్వాత ఈ హత్యలో దోషులు ఎవరో అధికారికంగా తేలుతుంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు సీబీఐ విచారణ మందగించింది. ఓవైపు ఎన్నికల సమయం కావడంతో కొంత గ్యాప్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లుగా సీబీఐ ఈ కేసులో అసలు నిందితులను అరెస్ట్ చేసే ప్రయత్నం చేసినా.. గత వైసీపీ ప్రభుత్వం ఏదో విధంగా వారి విధులకు ఆటంకం కలిగిస్తూనే ఉందనే ఆరోపణలు ఉన్నాయి. నిందితులను కాపాడేందుకు జగన్ తీవ్రంగా ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. దర్యాప్తు సక్రమంగా జరగకుండా మాజీ సీఎం జగన్ కుట్రలు చేసినట్లు ప్రచారం జరిగింది. ఏకంగా సీబీఐ అధికారులపై కేసులు నమోదు చేసిన సందర్భాలు చూశాము. దర్యాప్తు సంస్థల అధికారుల నైతికతను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం గత వైసీపీ ప్రభుత్వం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైసీపీ అధికారంలో లేదు. జగన్ ప్రజల మద్దతును కోల్పోయారు. ఈ నేపథ్యంలో సీబీఐ వివేకా కేసు దర్యాప్తును వేగవంతం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

జగన్ నిజాన్ని ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు

- జగన్- అదానీ అంశంపై మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి, నవంబర్ 29 (నినాదం న్యూస్) : జగన్ రెడ్డి... అదానీ విద్యుత్ కుంభకోణం కేసులో మొగుడ్ని కొట్టి మొగసాలకెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన రెండు లక్షల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ రెడ్డి... నిజాన్ని ఒప్పుకోకుండా... తానేదో తక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నానని, అందుకు తనకు బిరుదులు, అవార్డులు కూడా ఇవ్వొచ్చంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. "జగన్ రెడ్డికి నిజంగానే అవార్డులు, బిరుదులు ఇవ్వొచ్చు. తన అవినీతి సామ్రాజాన్ని అంతర్జాతీయ స్తాయికి తీసుకెళ్లి ప్రపంచ స్థాయిలో అవినీతి పరుడిగా పేరు సంపాదించినందుకు 'ఇంటర్నేషనల్ క్రిమినల్' అనే అవార్డు ఇవ్వొచ్చు. ప్రజా రాజధాని అమరావతి పై హామీని తుంగలో తొక్కినందుకు, హామీలు ఇచ్చి ప్రజలను మోసిగించినందుకు 'నమ్మక ద్రోహి' అనే అవార్డు కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఆర్థిక నేరగాడిగా జైలు శిక్ష అనుభవించి దేశంలోనే అందరి కన్నా ఎక్కువ కాలం బెయిల్ పైన బయట ఉన్న వ్యక్తిగా ' బెయిల్ పక్షి' అనే బిరుదు ఇవ్వాల్సిందే. పదే పదే అబద్ధాలు చెబుతూ... చెయ్యని, చేయలేని గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డికి 'పిట్టల దొర' ట్రెటిల్ కరెక్ట్ గా సెట్ అవుతుంది. సిగ్గు లజ్జా ఉన్న ఏ వ్యక్తి కూడా చేయని విధంగా సొంత చెల్లెళ్లనే రోడ్ల మీదకు ఈడ్చి వారి పరువు తీసే లాగా సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టించి, వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడినందుకు 'ఆంధ్ర భ్రష్ట రత్న' అవార్డు ఇవ్వొచ్చు. తన ఐదేళ్ల పాలనలో హత్యలు, దాడులతో హడలెత్తించినందుకు 'నరరూప రాక్షసుడు' బిరుదు సరిగ్గా సరిపోతుంది" అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు.

విద్యా వ్యవస్థపై మంత్రి

నారా లోకేశ్ కొత్త నిర్ణయం

అమరావతి, నవంబర్ 29 (నినాదం న్యూస్) : ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిసెంబర్ 7న తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహించాలని మంత్రి నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మెగా సమావేశానికి ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలను ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ శుక్రవారం లేఖను విడుదల చేశారు. విద్యావ్యవస్థకు అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిగా సమావేశం ఉండనుందన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరుగనుందని తెలిపారు. సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ... సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ఒకే పాఠశాలలో కాకుండా వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్– టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, పరివర్తన, క్రమశిక్షణను తల్లిదండ్రులు తెలుసుకోవచ్చి మంత్రి లోకేష్ లేఖలో పేర్కొన్నారు.

అబద్ధాల్లో జగన్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చు

- పలు అంశాలపై ప్రశ్నలు గుప్పించిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

అమరావతి, నవంబర్ 29 (నినాదం న్యూస్) : అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. "అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు?.. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు. ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని.. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడ్కైనా ఉందా? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్

అమరావతి, నవంబర్ 29 (నినాదం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ దర్శన విరామ సమయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రఘురామను ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సన్మానించారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 25 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 13 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 56,952 మంది భక్తులు దర్శించుకోగా 21,714 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ రూ. 3.84 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

ప్రజల్లోకి వెళ్లనున్న జగన్

- సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు
- సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం
- పర్యటనలో నేరుగా కార్యకర్తలతోనే సమావేశం

అమరావతి, నవంబర్ 29 (నినాదం న్యూస్) : జిల్లాల పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు.. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రతి బుధ, గురువారం కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు. పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. అలాగే రోజుకు మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో భేటీ కానున్నట్లు జగన్ తెలిపారు. తాను జిల్లాల పర్యటనలకు వచ్చేలోగానే జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి నుంచి మండలస్థాయి వరకు వివిధ విభాగాలకు సంబంధించిన అధ్యక్షులు, అన్ని కమిటీలు పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఇప్పటికే చెప్పామన్నారు. తన కార్యక్రమం మొదల్కొన తర్వాత మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు పార్టీ వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమం చేస్తామని.. ఆ తర్వాత బూత్ కమిటీల నుంచి గ్రామ కమిటీల ఏర్పాటు చేసే కార్యక్రమం కూడా చేపడతామన్నారు. గ్రామస్థాయి లో కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రతి ఒక్కరికీ ఒక ఫేస్ బుక్, ఇన్‌స్టా, వాట్సప్ ఉండాలి. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా దాన్ని వీడియో తీసి అప్ లోడ్ చేయాలి. యూట్యూబ్‌లో కూడా పోస్ట్ చేయాలని జగన్ స్పష్టం చేశారు. సంవత్సరం పూర్తయ్యే సరికి గ్రామంలో తెలుగుదేశం పార్టీని, చంద్రబా బును ప్రశ్నిస్తూ ప్రతి ఇంట్లోంచి వాయిస్ రావాలన్నారు. అది మనం చేస్తూ, మన కార్యకర్తలతో చేయించాలని సలహా ఇచ్చారు. సూపర్ సిక్స్ ఏమైంది? ఏమైంది సూపర్ సెవన్? మాకు చెప్పిన మాటలు ఏమ య్యాయి? అన్న దగ్గర నుంచి మొదల్కొన ప్రశ్నల వర్షం... ఏమైంది మా స్కూల్? ఏమైంది మా హాస్పిటల్? ఏమైంది మా పంటల కొనుగోలు పరిస్థితి? ఏమైంది మా ఆర్బీకే అన్నవరకు ప్రశ్నలు లేవాలని సూచించారు. ఇది జరగాలంటే మండల, మున్సిపాల్టీ వార్డు స్థాయిలో మీరు చాలా కీలకమైన పాత్ర పోషించాలి. మండలస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా మీరంతా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తన కార్యక్రమం మొదల్కొన తర్వాత మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నాతో పాటు మీరూ, నేనూ ఇద్దరం కలిసి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం చేయాలి. ఇది మన ఎజెండా. గతంలో మనకు 151 స్థానాలు వచ్చాయి. ఈ సారి తెలుగుదేశం పార్టీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి కష్టాలుంటాయి, నష్టాలుంటాయని కేరెక్టర్, క్రెడిబులిటీ మనం పడేస్తే మరలా ఏరుకోవడం కష్టం. కష్టకాలంలో ఉన్నప్పుడే మనకు అదొక పరీక్ష అని పార్టీ నేతలకు సూచించారు.

డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమే : ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

అమరావతి, నవంబర్ 29 (నినాదం న్యూస్) : గంజాయి, మ

తెలంగాణ జాతిపిత కెసిఆర్

- ఢిల్లీ పీఠాన్ని కదిలించి తెలంగాణ తెచ్చిన ఘనుడు కేసీఆర్
- దీక్ష దివాస్ సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ
- కార్యకర్తల సమావేశంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, నవంబర్ 29 (నినాదం న్యూస్): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణం సైతం లెక్కచేయకుండా దీక్ష చేసి తెలంగాణ పీఠానికి కలిగించి ప్రత్యేక రాష్ట్రాని సాధించిన ఘనుడు కెసిఆర్ అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోరాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం పువ్వాడ అజయ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పులాభిషేకం, అమరవీరుల స్థూపం వద్ద అమరరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ అనాడు 29 నవంబర్ 2009న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చేపట్టిన దీక్షను బగ్నం చేసి దీక్ష చేయకుండా కేసీఆర్‌ని అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించిన, కేసీఆర్ జైలులో ఉండగా కలవడానికి వెళ్లిన పువ్వాడ నాగేశ్వరరావుతో తెలంగాణ వచ్చేదాకా వెనక్కితగ్గేదే లేదని కేసీఆర్ అన్నారని తెలిపారు. కేసీఆర్‌ని జిల్లా జైలు నుండి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ దీక్ష విరమించారని అబద్దపు ప్రచారం చేసిన కానీ కేసీఆర్ హాస్పిటల్‌లోనే దీక్ష కొనసాగించారని అన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణ జాతిపిత అని అన్నారు.

1 నుండి ప్రభుత్వ విజయోత్సవాలు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వల దుర్గ ప్రసాద్

ఖమ్మం,నవంబర్ 29(నినాదం న్యూస్): రాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వల దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక సంజీవరెడ్డి భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఈనెల ఒకటి నుండి 9 తేదీ వరకు జరిగే విజయోత్సవాలను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి మండల పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించే విధంగా మండల కేంద్రంలో గ్రామాల్లోని అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించుకుంటూ విజయోత్సవాలని ప్రజాపాలనని ప్రజలకు చేరువయ్య విధంగా విజయోత్సవాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రేపు జరగబోయే స్థానిక సంస్థల(పంచాయితీ), ఎన్నికలకోసం బూత్ స్థాయి నుండి కార్యకర్తలను సన్నద్ధం చేయాలని దిశా నిర్దేశం చేసినారు. అదేవిధంగా రేపు జరగబోయే రైతు విజయోత్సవ రైతు పండగను మహబూబ్ నగర్ సభకు భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు రైతు సంఘం నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణప్రసాద్, దగ్గుల రఘుపతిరెడ్డి, యర్రం భాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,భూక్యా బాలాజి నాయక్, సూరంశెట్టి కిషోర్, గాలి దుర్గారావు,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,కొమ్మినేని రమేష్, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్రప్రకాష్, మంగిలాల్ నాయక్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్త,ఎదునూరి సీతారాములు, గాదె చెన్నారవులు పాల్గొన్నారు.

దంపతులను కబళించిన రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీకొట్టిన టాటా ఏస్.. - అక్కడికక్కడే భార్య.. ఆస్పత్రికి తరలిస్తుండగా భర్త మృతి
- మృతుల స్వస్థలం వరంగల్‌లోని ఉర్సు - అతి వేగమే ప్రమాదానికి కారణం..

వరంగల్ బ్యూరో, నవంబర్ 29 (నినాదం న్యూస్):

గీసుగొండ మండలం కొనాయమాకుల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. ఆటోను టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో దంపతులు సుభాన్, సమరీన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులు ఉర్సు గుట్టకు చెందిన వారిగా గుర్తించారు. పోలీసుల కథనం మేరకు.. వరంగల్ ఉర్సుకు చెందిన ఎండీ సుభాన్ (30) భార్య సమ్రిన్‌తో కలిసి కొత్తగా తీసుకున్న ఆటోలో గ్యాస్ నింపేందుకు కొమ్మాల పరిధిలోని సీఎన్జీ బంక్‌కు వెళ్లారు. గ్యాస్ నింపుకొని తిరిగి వస్తుండగా ధర్మారం గ్రామ శివారులో వరంగల్ నుండి నర్సంపేట వైపు అతివేగంగా వచ్చిన టాటా ఏస్ వాహనం ఎదురుగా ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్య సమ్రిన్ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. సుభాన్‌ను 108 వాహనంలో వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. సుభాని మామ సోఫీ ఫిర్యాదు మేరకు గీసుకొండ పోలీసులు టాటా ఏస్ డ్రైవర్ గడ్డం జస్వంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మహేందర్ తెలిపారు. టాటా ఏస్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం, అజాగ్రత్త కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కాగా.. రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందడం కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.

తీవ్రవాదం ప్రగతికి అవరోధం

- ఆశ్రయం కల్పిస్తే వినాశనమే
- ఆదివాసిగూడెంలో దుప్పట్లు పంపిణీ చేసిన పోలీసులు

మణుగూరు నవంబర్ 29 (నినాదం న్యూస్) : సమాజంలో తీవ్రవాదం ప్రగతికి అవరోధంగా మారుతుందని దీని పట్ల ఆదివాసి గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు పోలీస్ సిఐ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మణుగూరు మండలం బుడుగుల ఆదివాసి గూడెంలో కార్బన్ సెర్చ్ నిర్వహించి, అనంతరం వారికి చలికి కాచుకునేందుకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐమాట్లాడుతూ నక్సల్స్ అర్థంలేని నినాదాన్ని ఆదివాసీలు నమ్మకండి. వాళ్ళని నమ్మి ఆశ్రమం కల్పిస్తే చివరకు మిగిలేది వినాశనమేనని ఆయన గిరిజనులకు స్పష్టం చేశారు. నక్సల్స్ సిద్ధాంతాన్ని మావోయిస్టులు ఎప్పుడో విడనాడి హింస మార్గంలో పయనిస్తున్నారని ఆయన అన్నారు. భూస్వామ్య బూర్జవ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పి అమాయక గిరిజనులను బలి తీసుకుంటున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యల కోసం ఎవరైనా రాజ్యాంగబద్ధంగా పోరాటం చేసే హక్కు ఉంటుందని ఆయన అన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి రహస్యంగా ప్రవేశించే మావోలుకు గిరిజన గుడాల్లో ఆశ్రయం కల్పిస్తే చివరకు వినాశనమే మిగులుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసి గిరిజనులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల సమస్యలపై తిరుగుబాటు చేస్తే ప్రజలే ముందుకు వస్తారని ఆయన అన్నారు.

ఫోన్ సంభాషణ.. ప్రాణం తీసింది..

- చంద్రుపల్లి హత్య కేసులో నిందితుల అరెస్ట్
- 48 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు
- పథకం ప్రకారమే శ్రీకాంత్ మర్డర్
- వివరాలు వెల్లడించిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో నవంబర్ 29 (నినాదం న్యూస్) : ఇద్దరి మధ్య జరిగిన ఫోన్ సంబాషణలు ఓ నిండు ప్రాణాల్ని బలిగొంది. వ్యాపార నిమిత్తం జరిగిన ఫోన్ సంబాషణలు ఓ వ్యక్తి హత్యకు దారితీశాయి. రెండు రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం చంద్రుపల్లిలో జరిగిన హార్వెస్టర్ యజమాని శ్రీకాంత్ హత్య కేసును కాళేశ్వరం పోలీసులు చేధించారు. శుక్రవారం శ్రీకాంత్‌ను హత్య చేసిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మహాదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 27న కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రుపల్లిలో మంచిర్యాల జిల్లా కొమ్మెర గ్రామానికి చెందిన ముత్యాల శ్రీకాంత్ హత్యకు గురికాగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులు పొన్నం. శివకృష్ణ గౌడ్, ఎండీ ఫయాజ్, కురుమ సాయికిరణ్ అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి పొన్నం శివకృష్ణ గౌడ్ గ్రామంలోనే వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ చేతి బోర్లు వేస్తూ జీవిస్తున్నాడు. అయితే శివకృష్ణ భార్య వడ్డీలకు డబ్బులు ఇస్తుండగా, ఆమె తమ్ముడు పవన్ స్నేహితుడు ముత్యాల శ్రీకాంత్ అనే వ్యక్తి ఇన్ స్టాగ్రామ్ లో పరిచయమయ్యాడు, శ్రీకాంత్ కి డబ్బులు అవసరం ఉండటంతో పవన్ ని అడుగగా పవన్ అతని అక్క ద్వారా ఒక లక్ష రూపాయలు శ్రీకాంత్ కు ఇప్పించాడు. ఈ డబ్బుల విషయమై పవన్ వాళ్ల అక్క శ్రీకాంత్ కి తరచూ ఫోన్ చేస్తుండేది. అయితే ఇరువురి మధ్య జరుగుతున్న ఫోన్ సంబాషణలను శివకృష్ణ గమనించి అనుమానించి వార్నింగ్ ఇచ్చాడు. శ్రీకాంత్ మళ్ళీ డబ్బుల విషయమై భార్యతో ఫోన్ మాట్లాడడం గమనించిన శివకృష్ణ తాను చెప్పినా కూడా వినటం లేదని ఎలాగైనా శ్రీకాంత్ ని చంపాలని నిర్ణయించుకున్నాడు. శివకృష్ణ ఈ క్రమంలో శ్రీకాంత్ గ్రామానికి చెందిన కురుమ సాయి అనే వ్యక్తితో పరిచయం పెంచుకొని, శ్రీకాంత్ ని ఎలాగైనా చంపాలని, అందుకు సహకరించాలని కోరడంతో అతను ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో శ్రీకాంత్ దినచర్యను గమనిస్తున్న క్రమంలో శివకృష్ణ చిన్ననాటి మిత్రుడైన ఎండీ ఫయాజ్ కు సైతం విషయాలన్నీ చెప్పి శ్రీకాంత్‌ను చంపాలని అతని సహయం కోరారు. ఇలా ముగ్గురు కలిసి శ్రీకాంత్‌ను చంపేందుకు పక్కా పథకం వేశారు. ఈ నెల 27న శివకృష్ణ, ఎండి ఫయాజ్‌లు ఇద్దరు పల్సర్ బైక్ పై కొమ్మెర గ్రామానికి వెళ్లి శ్రీకాంత్ గురించి ఆరా తీశారు. అయితే అతని ఇంటి వద్ద చూడగా శ్రీకాంత్ ఇంట్లో లేకపోవడంతో అతని గురించి ఆరా తీయగా అన్నారం దగ్గరలోని చంద్రుపల్లిలో హార్వెస్టర్ దగ్గరకు వెళ్లినట్లు సమాచారం తెలుసుకుని ఇద్దరు చంద్రుపల్లి గ్రామానికి చేరుకోగా ముత్యాల శ్రీకాంత్ కారులో ఉండడం గమనించిన శివకృష్ణ శ్రీకాంత్ ని కారులో నుండి బయటకు లాగి కొడుతుండగా, ముందుగానే వారి వెంట తెచ్చుకున్న కత్తిని ఫయాజ్ శివకృష్ణ చేతికి ఇవ్వగా అతను విచక్షణారహితంగా శ్రీకాంత్‌ను పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ సమయంలో గ్రామస్తులు రావటం చూసి బైకు వదిలి పారిపోయినట్లు డీఎస్పీ వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న క్రమంలో చంద్రుపల్లి దగ్గర అడవిలో హత్యకు ఉపయోగించిన ఆయుధాలు మాయం చేసేందుకు వచ్చిన వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 48గంటల్లోనే హత్యను చేధించిన పోలీసులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో సీఐ రామచందర్రావు, కాళేశ్వరం మహాదేవపూర్, పలిమెల ఎస్సైలు చక్రపాణి, పవన్ కుమార్ తమాషా రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో జిల్లా వైద్యాధికారి తనిఖీలు

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 29 నినాదం న్యూస్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్యాధికారి మధుసూదన్ తనిఖీలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని జిల్లా వైద్యాధికారి అన్నారు. ఆసుపత్రులలో నీ క్యాజువాలిటి,ల్యాబ్, ఎక్సేర్ రూమ్, మెడికల్ స్టార్స్, అల్ట్రా సౌండ్ మెషిన్ గదులను తనిఖీలు చేశారు. ప్రైవేట్ ఆసుపతుల యాజమాన్యాలు నిబద్ధతతో వైద్య సేవలు అందించాలని రోగులకు ఇష్టారీతిన పరీక్షలు నిర్వహించకుండా అవసరాన్ని బట్టి పరీక్షలు నిర్వహించాలని రోగులకు పరీక్షలకి సంబంధించిన రెట్లపట్టిక, ల్యాబ్ టెస్టుల ధరల పట్టికలను, తెలుగు ఇంగ్లీషు భాషలలో ఏర్పాటు చేయాలని సూచించారు. హెూమియో ఆసుపత్రులలో హెూమియో వైద్యం మాత్రమే నిర్వహించాలని తెలిపారు. గైనకాలజిస్ట్ ,రీడియలగిస్ట్ లేని అల్ట్రా సౌండ్ మెషిన్‌లను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ధనార్జనే ధ్యేయంగా కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, పిఓఎంసి హెచ్ డాక్టర్ శ్రీదేవి, ఇన్చార్జి డెమో శ్రీదేవి డాటా ఆపరేటర్ మహేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు గురుకుల విద్యార్థులు

ములుగు ప్రతినిధి, నవంబర్ 29 నినాదం న్యూస్

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్ తెలిపారు. అక్టోబర్ 26న హన్మకొండ డీఎస్ఏ బాక్సింగ్ హాల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-19 బాక్సింగ్ పోటీలలో లక్ష్మి ప్రసన్న స్వర్ణ పతకం,ఈ నెల 16న జరిగిన అండర్-17 బాక్సింగ్ పోటీలలో బి.అక్షయ స్వర్ణ పతకం, కె. కీర్తన స్వర్ణ పతకం, ఎస్.హర్షిత స్వర్ణ పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు, డిసెంబర్ 2,3న హన్మకొండలోని కెడిసి ప్రక్కన ప్రభుత్వ పాఠశాల మైదానం, బాక్సింగ్ హాల్ ఎస్జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ నర్మదబాయ్, పిడి త్రివేణి, పిఈటీ శ్రీలత, ఉపాధ్యాయులు, అభినందించారు.

గ్రామాల్లో సమాచారం సేకరించండి

- విధుల్లో అప్రమత్తంగా ఉండాలి - పోలీసులకు సీపీ దిశానిర్దేశం

వరంగల్ బ్యూరో, నవంబర్ 29 (నినాదం న్యూస్): రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి సమాచారాన్ని సేకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని సూచించారు. కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న సమావేశంలో ముందుగా పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టు, కోర్టు కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు శిక్ష పడేలా సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా సూచించారు. తరుచూ నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్లు తెరవాలని ఆదేశించారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్‌తో పాటు, ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూధన్, దేవేందర్ రెడ్డి, కిషోర్ కుమార్, పార్థసారథి, విజయ్‌కుమార్, తిరుపతి, భీంశర్మ, సైదులుతో పాటు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు స్థంభంపల్లి (పీ.పీ) విద్యార్థి ఎంపిక

మహాముత్తారం, నవంబర్ 29 (నినాదంన్యూస్): మంచిర్యాలలో డిసెంబర్ 1న జరిగే రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలకు మహాముత్తారం మండలం స్థంభంపల్లి పీపీ ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారు. నవంబర్ 23న జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ బ్రాడ్జంప్ లో స్థంభంపల్లి పీపీ ప్రాథమిక పాఠశాల విద్యార్థి పసుల ఆర్యన్ ప్రతిభ కనబర్చి డిసెంబర్ 01న మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్తాయి క్రీడలలో పాల్గొంటారని జీల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూతల సమ్మయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడల ఎంపికకు కోచ్ గా సహకరించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడు పసుల శ్రీకాంత్, రవికుమార్ లకు, ఆర్యన్ రాష్ట్ర స్థాయికీ ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయులు భూక్య రవినాయక్ ఉపాధ్యాయిని కొంబం పద్మ తల్లిదండ్రులు పసుల రాధిక -రవికుమార్ లు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రైతు పండుగ సంబరాలను విజయవంతం చేయండి

ఆళ్లపల్లి నవంబర్ 29 నినాదం న్యూస్ : మహబూబ్ నగర్‌లో నేటి నుంచి జరిగే రైతు పండుగ సంబరాలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండుగ కార్యక్రమంలో మహాసభలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతారని ఆళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు నేరుగా లైవ్‌లో రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ కోరారు.

గంగారంలో కేంద్ర సచివాలయ సెక్షన్ ఆఫీసర్ల బృందం క్షేత్రస్థాయిలో సందర్శన

కాటారం, నవంబర్ 29, నినాదం న్యూస్ : కేంద్ర సచివాలయ సెక్షన్ ఆఫీసర్ల బృందం గంగారం గ్రామ పంచాయతీని శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ క్రమంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి అందిస్తున్న సేవల గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అందిస్తున్న సేవల వివరాలు తెలుసుకున్నారు. మహిళా సంఘాలతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించి రుణ సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఉన్నత, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలు సందర్శించి పిల్లలకు అందిస్తున్న సదుపాయాలు తెలుసుకొని, గ్రామీణ చేతి వృత్తుల ద్వారా పొందుతున్న ఉపాధి అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందంఅధికారులు అనూప్ సింగ్, ప్రవీణ్, అరవింద్ కుమార్ సింగ్, ఎంపీడీఓ అడ్డురి బాబు, ఏపీఓ నేరడ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు బీరెల్లి కర్ణాకర్, షగీర్ ఖాన్, సాంకేతిక సహాయకులు రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రాధాన్యతతో

సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సేవలు

- ప్రతి శుక్రవారం ప్రత్యేక క్లీనిక్
- జిల్లా ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్ వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజుమల్ల ఖాన్

ఖమ్మం,నవంబర్ 29(నినాదం న్యూస్): సీనియర్ సిటిజన్స్ కు జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక ప్రాధాన్యతతో ఒకేచోట వివిధ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ ల కొరకు ప్రత్యేక వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగంలో అందించే సేవలు, అక్కడ ఉన్న వసతులు మొదలగు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి వైద్యం చేయించుకొని వెళ్ళే వరకు పాటించాల్సిన పద్ధతుల గురించి కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వివిధ రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇంకా ఏం వసతులు కావాలి వంటి అంశాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రదర్శించిన బోర్డులోని మెడిసిన్ వివరాలను మెడిసిన్ డిస్పెన్సరీలోకి వెళ్లి బోర్డుపై ఉన్న మందులు ఉన్నాయో లేదో స్టాక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగం ద్వారా సంపూర్ణ సేవలు అందించాలని, ఇక్కడ వృద్ధుల కోసం హెల్పర్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల విభాగంలో

ప్రత్యేకంగా ఓపి నిర్వహించడం జరుగుతుందని, దీనిని అవసరమైన వృద్ధులు వినియోగించు కోవాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, ఫార్మసిస్ట్ గ్రేడ్ -2 డిస్పెన్సరీ సోమ్లా నాయక్, సూపర్వైజర్ పద్మావతి, డా. సతీష్, డ్యూటీ డాక్టర్ లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సుకు తరలిన రైతులు

చింతపల్లి, నవంబర్ 29 (నినాదం న్యూస్)
మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్‌లో నిర్వహిస్తున్న రైతు సదస్సుకు మండలంలోని వివిధ గ్రామాల రైతులు శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ కుమారి ఆకుపచ్చ జండా ఊపి రైతులు వెళ్తున్న బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమిస్తాపూర్ లో రాష్ట్రస్థాయి రైతు సదస్సును నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులో రైతులకు అవసరమైన 150 రకాల ప్రదర్శనలు ఉంటాయని, వ్యవసాయానికి వినియోగించే అధునాతన పరికరాలను ప్రదర్శించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతు సదస్సులో పాల్గొన్న రైతులకు అధునాతన వ్యవసాయ పద్ధతులను అవగాహన చేసుకోవడం సులభతరం కాగలదని ఆమె అన్నారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీన రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి చేసే ప్రసంగాన్ని వీడియో ద్వారా వీక్షించడానికి రైతులు సాయంత్రం నాలుగు గంటలకు రైతు వేదిక వద్దకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు నరసింహ, మధు, మౌనిక, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

కాటారంలో ప్రజాపాలన కళాయాత్ర ప్రచారం

కాటారం, నవంబర్ 29 నినాదం న్యూస్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయడంలో భాగంగా శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కాటారం మండలం చేరుకున్నారు. మండలంలోని కొత్తపల్లి, చింతకాని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పైన కళాజాత నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహిస్తున్నారు. సన్న వడ్ల వరి ధాన్యానికి 500 బోనస్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 2 వందల యూనిట్ల ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల పెంపు, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ పైన అనేక పాటలను పాడుతూ ప్రదర్శన ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓనపాకల కుమార్, కమ్మల ప్రవీణ్ కుమార్, ఆత్మకూరి మహేందర్, చీకట్ల శంకర్ ,చిలుముల మధుబాబు, సెగ్గం శిరీష జాడీ సుమలత పులి రాధిక, కాస స్వాతి, గడ్డం నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- తహశీల్దార్ శ్రీనివాస్

మహాముత్తారం, నవంబర్ 29 (నినాదం న్యూస్):
ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని తహశీల్దార్ శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం మహాముత్తారం మండలం పెగడపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, కిచెన్ రూం, పరిసరాలను ఆయన పరిశీలించారు. వంట గదిని తనిఖీ చేసి వంటకాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు బోజనం అందించాలని, నాణ్యమైన బోజనం విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రైతు పండుగను విజయవంతం చేయండి

- మరిపెడ ఏవో వీరసింగ్

డోర్నకల్ /మరిపెడ నవంబర్ 29(నినాదం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ఏడాది కాలం పూర్తి చేస్తున్న సందర్భంగా రైతు పండుగను నిర్వహించడం జరుగుతుందని మరిపెడ మండల ఏవో వీరసింగ్ తెలిపారు. 30వ తారీఖున మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామ రైతు వేదికలో రైతు పండుగను లైవ్ ప్రోగ్రాం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు,రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

రైతును రాజుగా చేయడమే లక్ష్యం : తోట రమేష్

మంగపేట, నవంబర్ 29 (నినాదం న్యూస్):
దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతును రాజుగా చేయడం ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తాయని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో రైతులతో ప్రజా విజయోత్సవంలో భాగంగా రైతు పండుగ రైతే రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోటా రమేష్, రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా రైతు భీమా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి పథకాలను రైతుల అభివృద్ధి కోసం అమలు చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా సహకార సంఘాల ద్వారా ఎంఎస్పీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తూ ఎరువులు విత్తనాలను అందిస్తుందని రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా రైతు సంక్షేమం కోసం ఈ పథకాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గేదెల యూనిట్లు త్వరగా గ్రౌండింగ్ చేయాలి

- డిఆర్డీఏ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 29 నినాదం న్యూస్
పాడి గేదెల యూనిట్లను త్వరగా గ్రౌండింగ్ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు, మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా నమోదు చేయడం, పాడి గేదెలు యూనిట్లు గ్రౌండింగ్, ఇందిరా మహిళా శక్తి కాంటీన్లు నిర్వహణ, స్వయం సహాయక సంఘాలు ద్వారా ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై గ్రామీణాభివృద్ధి శాఖ డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 80 వేలకు పైగా మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఇంకనూ ఎవరైనా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు గా నమోదు కాకపోతే అలాంటి వారిని గుర్తించి సభ్యులుగా చేయాలని, 10 మంది ఉంటే నూతన సంఘం ఏర్పాటు చేయాలని సూచించారు. నూటికి నూరు శాతం ప్రతి

మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు కావాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో 15 అంశాలలో వ్యాపారులు నిర్వహణకు అవకాశం ఉందని అన్నారు. వచ్చే నెల 5వ తేదీన శిల్పారామంలో జరుగనున్న ఎగ్జిబిషన్‌లో మన జిల్లాకు 2 స్టాళ్లు కేటాయించారని స్టాళ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదేని ప్రమాదం వాటిల్లితే కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం చేకూరేందుకు వీలుగా ప్రతి ఒక్కరినీ ఇన్సూరెన్సులో నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 27 వేల మందిని మాత్రమే నమోదు చేశారని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వచ్చే నెల 15వ తేదీ వరకు ప్రతి మహిళను నమోదు చేయాలని ఆదేశిం చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండాలని సూచించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నయా చేతన 3.2లో చిన్నారి నుండి వయోవృద్ధుల వరకు వివక్షత లేకుండా చూడాలన్నారు. ఏపీఎంల విధులు చాలా కీలకమని గ్రామ స్థాయిలో కార్యదర్శి, విఓ, ఆశా విస్తృతంగా ఈ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశామని మరికొన్ని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. డిఆర్డీఏ ద్వారా 30 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండాకొనుగోలు చేయాలని తెలిపారు. 17 శాతం మాయిచ్చర్ ఉంటే జాప్యం. లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగిన పనులకు సంబంధించిన దృవీకరణ లు పంపాలని, ఆలస్యం కావడం వల్ల నిధులు చెల్లింపుకు జాప్యం జరుగుతున్నదని తెలిపారు. అనంతరం మొరంచపల్లిలో మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహిస్తున్న మోకిడి రమ, దయ్యాల పద్మలతో కలెక్టర్ ముఖాముఖి అయ్యారు. క్యాంటీన్ నిర్వహణ వల్ల ఖర్చులు పోను ఎంత లాభం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు కావలసినటువంటి సౌకర్యాలను తెలియజేయాలని తెలుపగా నిర్వాహకులు క్యాంటీన్ మంచిగా నడుస్తుందని ఖర్చులు పోను రోజుకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు మిగులుతున్నాయని తెలిపారు. తాము రెండు నెలల క్రితం క్యాంటీన్ ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భం గా క్యాంటీన్ నిర్వహకులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ఎల్డిఎం తిరుపతి, డిపిఎంలు, ఏపీఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే
- ఘనపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 29 నినాదం న్యూస్
నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులు, విధుల నిర్వహణ, పరిష్కారం, పోలీస్ స్టేషన్లోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు నియంత్రణకు సంబంధించిన చర్యల గురించి ఎస్పి అశోక్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పెండింగ్ కేసులు, రికార్డులు, రికార్డ్ రూమ్, రైటర్ రూమ్, లాకప్ రూం వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. దొంగతనాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పాత నేరస్థుల

పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరుచుకోవాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల

న్నారు. మండలంలో ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఎస్పి కిరణ్ ఖరే ఆదేశించారు. అంతకు ముందు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఘనపురం మండల కేంద్రంలోని డిసిసి బ్యాంక్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, సీసీ కెమెరాల పనితీరు, బ్యాంకుకు సంబందించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బ్యాంక్ అధికారులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేశ్ ఘనపురం ఎస్సై ఆర్ అశోక్, సీసీ ఫసియుద్దిన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థికాభివృద్ధి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 29 నినాదం న్యూస్
ఇందిరా మహిళా శక్తి పథకం మహిళా ఆర్థికాభివృద్ధికి తోడ్పాడు అందిస్తుందని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో మహిళా సమాఖ్యలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా కాంటీన్‌లో అల్పాహారం చేసి నగదు చెల్లించారు. ఈ సందర్భంగా కాంటీన్ నిర్వాహకురాలు అజ్మీర విజయను క్యాంటీన్ ఎలా నడుస్తోంది, రోజుకు ఎన్ని రూపాయలు వస్తున్నాయి, వ్యాపారం అనుకూలంగా ఉందా అని ఆరా తీశారు. అల్పాహారంలో వడ తిన్న జిల్లా కలెక్టర్ బావుంది,

రుచిగా ఉందని అభినందిం చారు. నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్ధికి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తుందని, స్వయం సహాయక గ్రూపుల సభ్యులు సద్వినియోగం చేసుకుని వ్యాపార వేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి రావాలని ఆకాంక్షిం చారు. వ్యాపారాభివృద్ధికి ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి, అలాగే ఇతర కార్యక్రమాలు జరిగే సందర్భంగా కార్యాలయం ముందర స్టాల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్యాంటీన్ అందరికీ తెలిసేలా పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈఓ రాజేందర్ తదితరులు కలెక్టర్ తో పాటు అల్పాహారం చేశారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 29 నినాదం న్యూస్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ విస్తృతంగా పర్యటించి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు, ఇంకెపల్లి, సురారం, మహదేవ పూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో కొనుగోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లను ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం కాళేశ్వరంలో గల గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, మహదేవపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార నాణ్యత పాటించాలని సూచించారు. బియ్యం, సరుకులు నాణ్యత లోపిస్తే తక్షణమే

తొలగించాలని వంటకు ఉపయోగించొద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చింతపల్లి, నవంబర్ 29(నినాదం న్యూస్)
రోడ్డుపై నిలిపి ఉన్న ట్రాక్టర్ను ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓయువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని చింతపల్లి సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఘడియగౌరారం గ్రామానికి చెందిన చెట్టిమళ్ల వెంకయ్య,వెంకటమ్మ దంపతుల కుమారుడు చెట్టిమళ్ల విక్రంకుమార్(20) గురువారం రాత్రి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కుటుంబ సర్వే దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. మార్గమధ్యలో డీజిల్ లేక ఓ ట్రాక్టర్కు నిలిపి ఉంచారు. రాత్రి సమయం కావటంతో ద్విచక్రవాహనం, నిలిపి ఉన్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుడుని చికిత్స నిమిత్తం మండలంలోని మాల్ తరలించగా అప్పటికే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు.

47వ రోజు కొనసాగిన అన్నదానం

కోదాడ(అనంతగిరి), నవంబర్ 29 (నినాదం న్యూస్):
తెలంగాణా శబరిమలగా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజులపాటు కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 47వ రోజు అన్న దాతలుగా కోదాడ వాస్తవ్యులు శ్రీ అర్వపల్లి సత్యనారాయణ గురు స్వామి ఆధ్వర్యంలోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప భక్త బృందంవారు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య,యత్తపు యశ్వంత్,ముత్తినేని కోటేశ్వరరావు, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, ధరావత్ హుస్సేన్ నాయక్, వంగాల వెంకటేశ్వర్లు,పాలూరి సతీష్, సుమారుగ దీక్షా స్వాములు, భక్తులు 180 మంది పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్

మహాముత్తారం, నవంబర్ 29 (నినాదం న్యూస్):

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రుణాలు పొందిన అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బ్యాంకులో ఇప్పటి వరకు రుణాలు తీసుకున్న 410 మంది రైతులకు 2 కోట్ల 44 లక్షల 38వేల 765 రుణమాఫీ జరిగిందని తెలిపారు. మరో 249 మంది రైతులు 2 కోట్ల 22 లక్షల రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. రైతు పండుగల్లో భాగంగా ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోదాడ(అనంతగిరి),నవంబర్ 29 (నినాదం న్యూస్):

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామ శివారులో గల జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం మధ్యాహ్నం సమయంలో అనంతగిరి మండలం లక్కవరం గ్రామానికి చెందిన పణితి ఎలిషా రోడ్డు దాటుతుండగా కోదాడ నుండి ఖమ్మం వైపుకు వెళుతున్న డ్రైవర్ చింతమల్ల నరసయ్య తన కారును అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో ఎలిషాను కు తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడి కొడుకు తిరపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేత్ర పర్వంగా శివపార్వతుల కల్యాణం

పోటెత్తిన భక్తజనం

మంగపేట, నవంబర్ 29 (నినాదం న్యూస్) :
ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవస్థానంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా సాగింది. శివాలయ మండపంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను నూతన వస్త్రాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక సేవలో తీర్చిదిద్దారు. ఆలయ అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వేద మంత్రాల పఠనాలతో సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలిపూజలు నిర్వహించి అనంతరం శివపార్వతుల

కల్యాణతంతు ప్రారంభించారు. శివపార్వతుల కళ్యాణం తిలకించడానికి ఆలయానికి విచ్చేసిన భక్తులు చేసిన శంభోశంకర హరహర మహాదేవ అంటూ భక్తి పారవశ్యంతో

చేసిన శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగిపోయింది. కళ్యాణ కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తజనం పోటెత్తారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి , అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.

మహా పడిపూజలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, నవంబర్ 29 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 130 సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ బస్తీలో రాష్ట్ర ఐఎన్టియుసి అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పాడిన భక్తి, భజన గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి గారు, కృష్ణ గౌడ్, రమేష్ మంజుల్కర్, వీరేష్ గుప్తా, నాగరాజు, కే శంకర్, వాణి, సదానంద అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

ఛలో దీక్షా దివాస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

అల్వాల్, నవంబర్29 (నినాదం న్యూస్) : అల్వాల్ సర్కిల్ నుండి చలో దివస్ దీక్షకు భారీగా తరలిన బిఆర్ ఎస్ నాయకులు. మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ,వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, నంది కంటి శ్రీధర్ తో సహా దివస్ దీక్షకు భారీ పెద్ద మొత్తం కార్యకర్తలతో తరలి వెళ్లారు. ముందుగా తెలంగాణ తల్లి కి జయశంకర్ సార్ కు పూలమాలలతో నివాళులు అర్పించి భారీ కార్యకర్తల అభిమానంతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ కార్యకర్తలు అనిల్ కిషోర్ గౌడ్, శోభన్ బాబు, చరణ్ గిరి ,యాదగిరి గౌడ్, పాల్గొన్నారు

తప్పిపోయిన నాగభూషణంను కుటుంబసభ్యుల
చెంతకు చేర్చిన మాతృదేవోభవ

మహేశ్వరం, నవంబర్ 28 (నినాదం న్యూస్) : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, పొలమూరు తాలుకకు చెందిన కవూరు నాగభూషణం (61) మతిస్థిమితం సరిగ్గాలేక పోవడంతో ఇంటినుండి తప్పిపోయి రైలులో హైదరాబాద్ కు వచ్చి బంజారాహిల్స్ ప్రాంతంలో రోడ్డు డివైడర్ పై మాసి న బట్టలతో పెరిగిన జుట్టు,గడ్డలతో రోజుల తరబడి అక్కడే కూర్చోని ఉండటంతో అక్కడి వారు గమనించి మాతృదేవోభవ అనాధ ఆశ్రమనికి సమాచారం అందించారు. ఆశ్రమ వ్యవస్థాప కుడు గట్టు గిరి అతని టీంతో అక్కడకు చేరుకొని అతని వివరాలు కనుకొనే ప్రయత్నం చేయగా తనపే రు నాగభూషణం అని మాత్రమే చెప్పడం జరిగింది. అడ్రస్ స్పష్టంగా చెప్పలేకపోవడంతో అత న్ని చేరదీసి మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించి ఎర్రగడ్డ మానసిక వైద్యాశా లలో ట్రీట్మెంట్ అందించిన తరువాత ఆయన ఆరోగ్యం కుదుటుపడింది. ఆయన పూర్తి వివరాలు కనుగొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఆశ్రమనికి వచ్చి నాగభూషణం ను గుర్తుపట్టి కన్నీరుకార్చారు. వారి భార్య సత్యవతి, కూతురు పద్మ మాట్లాడు తూ నాగభూష ణం ను మళ్ళీ కండ్లరా చూస్తామనుకోలేదని మళ్ళీ మాములు మనిషిగా మార్చి తమ కుటుంబా నికి క్షేమంగా అప్పగించిన మాతృదేవోభవ ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరికి కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకల్లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, నవంబర్ 29 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పాడిపూజ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని అయ్యప్ప స్వామిని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గురువా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాగరాజు, అనిల్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మైనారిటీ ప్రెసిడెంట్ అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

2న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవం

- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్, నవంబర్29 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో నిర్మాణం చేపట్టిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం భవనాల ప్రారంభోత్సవం డిసెంబర్ 2వ తేదీన నిర్వహించుటకు అధికారులు ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణం భవన సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి,పోలీస్ ఉన్నత అధికారులతో కలిసి బాచుపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగ మేయర్ విశ్వవిద్యాలయం, పోలీస్ అధికారులతో ఏర్పాట్ల గురించి చర్చించి,అనంతరం సభాస్థలం,పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు .ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఎన్ఎంసి, పోలీస్ అధికారులకు మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి శ్రీనివాసరావు, సీఐ ఉపేందర్,తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు వెలుదండ నిత్యానందరావు,రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు,ఇతర ముఖ్య అధికారులు,ఎన్ఎంసి అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వ్యక్తి కాదు ఒక చరిత్ర

- చరిత్రను చెరపాలని చూడడం మూర్ఖత్వం
- దీక్షా దివాస్ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్
- తెలంగాణలో నివసించే వారందరిని సమదృష్టితో చూసిన మహానేత కేసీఆర్
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవంబర్ 29 (నినాదం న్యూస్) : సమైక్య ప్రభుత్వాల పాలనలో అడుగడుగునా వివక్షతకు గురైన ప్రాంతం తెలంగాణ. స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ దశ, దిశను మార్చేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన నవంబర్ 29, 2009 ను స్మరించుకుంటూ నిర్వహించే కార్యక్రమమే దీక్షా దివాస్. దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమానికి దీక్షా దివాస్ కార్యక్రమ ఇంచార్జ్, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ తో పాటుగా బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా దీక్షా దివాస్ ప్రారంభ సూచికగా తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపానికి పూలను వేస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జాతిపిత కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి చెందుతుందని భావించిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ "తెలంగాణ వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో" అనే నినాదంతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన మహత్తరమైన రోజే ఈ దీక్షా దివాస్ అని అన్నారు. గత 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షకు గురై ధ్వంసమైన తెలంగాణ ప్రాంతాన్ని కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించడమే కాక, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలోనే దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు భయపడిన నాటి యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేస్తూ అప్పటి హోం శాఖ మంత్రి చిదంబరం ద్వారా అర్ధరాత్రి ప్రకటన చేయించారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ పాలకులు మాత్రం తెలంగాణ చరిత్రలో కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు మర్చిపోయే విధంగా అభివృద్ధి చేస్తామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కెసిఆర్ ఒక వ్యక్తి కాదు ఒక చరిత్ర, తమ పాలనతో వ్యక్తిని మరిపించవచ్చు కానీ, చరిత్రను మర్చిపోయాలా చేస్తాం అనడం మూర?త్వమే అవుతుందని స్వామి గౌడ్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. అనంతరం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సమైక్య పాలకుల చేతిలో అడుగున వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా ముందుకు సాగారు. కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, తెలంగాణ దార్శనికుడు కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే అభివృద్ధి మంత్రంగా రాష్ట్రాన్ని దేశ తలసరి ఆదాయంతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా మా వాళ్లేనంటూ సంక్షేమం, అభివృద్ధిలో కుల, మత, ప్రాంతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలలో జలసిరులు నింపి సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అభివృద్ధిలో దేశంలోనే అగ్రపదాన నిలిచిన హైదరాబాద్ నగరాన్ని అండర్ పాసులు, ఫ్లై ఓవర్ లు, మెట్రో విస్తరణతో మరింత అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ మార్గదర్శకత్వం లోని టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలలో వారు చేసిన అభివృద్ధి శూన్యమని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చిన పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలిచే పరిస్థితి లేదని, ఎన్నికలు ఎప్పుడైనా బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు తమ మద్దతును తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే వివరించారు. జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శండీపూర్ రాజు మాట్లాడుతూ బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంతో కొట్లాడి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు కాలనీలలో ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల వద్దకు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించి రానున్న జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా మరోమారు రెపరెపలాడే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

- భూత్పూరు రైతు పండగను జయప్రదం చెయ్యండి
- ఛలో మహబూబ్ నగర్ రైతు పండుగ

మహేశ్వరం, నవంబరు 29 (నినాదం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటు అయ్యి సంవత్సర కాలం గడిచిన శుభ సందర్భంగా ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వంలో రైతు పండుగను జయప్రదం చేయాలని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ పిలుపునిచ్చారు.రేపు మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూరులో జరిగే రైతు పండుగకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి రైతులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలనీ తెలిపారు.ఈ బారీ బహిరంగ సభకు లినల్లమల్ల ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు కల్వకుర్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు మరియు రాష్ట్ర మంత్రి వర్గం సహచర మంత్రులు,ఎంపీలు ,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు హాజరవుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ. ఈనెల 30న మరో 4 నాలుగు లక్షల మందికి రుణమాఫీ.. సంక్రాంతి నుంచి ఎకరాకు రూ.7,500 రైతు భరోసా సాయం, దేశంలోనే వరిసాగు విస్తీర్ణంలో అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ..కాబట్టి ప్రతి ఒక్క రైతన్నలు రైతు పండుగ సంబరాలలో పాల్గొనగలరనీ మనవి ఈ కార్యక్రమంలో లికడ్తల్ మండల అధ్యక్షులు బిచ్య నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్ వాస్పుల శ్రీశైలం ఎం ఎస్ యు ఐ మండల్ అధ్యక్షులు సబుద్దీన్ అమంగల్ టౌన్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ చెన్నయ్య శ్రీను పవన్ తదితరులు పాల్గొన్నారు

నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 3 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు.శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు కూన శ్రీశైలం గౌడ్ ను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

మార్కెట్ ఛైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్‌కు ఘన సన్మానం

మహేశ్వరం, నవంబర్ 28 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని కడ్తాల్ మండల అధ్యక్షులు భిచ్యా నాయక్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్ కు న్యమతపుర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు అభిమానులు తో కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భీచ్య నాయక్ మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రైతుల నిరుపేదలకు అండగా గిట్టుబాటు ధరలు ఆకాశాన్ని అందించే బాధ్యత, రైతును రాజు చేసే అధికారం కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉందన్నారు. నిరుపేద అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. చరిత్రలోనే ఏ ప్రభుత్వం పాములు చేయని పథకాలను సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలోనే నిలిచిపోవాలన్నారు. ప్రతి నిరుపేదకు అండగా ఉంటేనే మనము వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బొదస్ మహేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఫరూఖ్ జాన్ రెడ్డి లక్ష్మీనారాయణ ఖదీర్ సాబేర్ పవన్ కుమార్ హరి లింగంతదితరులు పాల్గొన్నారు.

సరైన ఆహారం పెట్టండి అంటే అరెస్టులా?

అల్వాల్, నవంబర్ 29 (నినాదం న్యూస్) : గురుకుల పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సరియైన ఆహారం పెట్టండి అంటే అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు మోయి సుజాత అన్నారు. శుక్రవారంబిజెపి బీసీ మోర్చా చైర్మన్ ఆనంద్ గౌడ్ పిలుపుమేరకు తెలంగాణ సంక్షేమ సంఘం ముట్టడికి ప్రయత్నంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు మోయి సుజాతను అరెస్టు చేసి సాయంత్రం విడిచిపెట్టారు. గురుకుల పాఠశాలలో సరియైన ఆహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందుకు చేపట్టిన సంక్షేమ భవన ముముట్టడిని చేపట్టడంలో అరెస్టు చేశారని తెలియజేశారు

ఫార్మా రద్దు అభినందనీయం

- ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య

కొడంగల్ నినాదం : రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని లగచర్లలో ఫార్మా కంపెనీ భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయడం పట్ల సిపిఎం,వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు హర్షవ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ... లగచర్ల,హకీంపేట్,రోటి బండ తండా,పులిచెర్ల తండా ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం 1374 ఎకరాలు భూ సేకరణ చెయ్యాలని ప్రభుత్వం భావించినప్పటి నుండి ఫార్మా భూ సేకరణకు వ్యతిరేకంగా రైతాంగానికి మద్దతుగా సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ లో 500 మంది రైతులతో జిల్లా భూ సదస్సు నిర్వహించి రైతులను సంఘటితం చేశామన్నారు..పోలేపల్లి నుండి హకింపేట పాదయాత్ర,దీక్షలు, గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించి రైతులకు రైతు కుటుంబాలకు భరోసా కల్పించి అనేక రూపాలలో పోరాటాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఈ నెల 11 జరిగిన లగచర్ల ఘటన అనంతరము సిపిఎం వామపక్ష రాష్ట్ర అగ్రనాయకులు గ్రామానికి సందర్శించి రైతు కుటుంబాలను పరామర్శించి వాళ్లకు వారి కుటుంబాలకు భరోసా కల్పించి. గ్రామాల్లో ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులు ఫార్మ కంపెనీకి రైతులు భూములు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి, సీఎంను ప్రభుత్వాన్ని పునరాలోచించే విధంగా చేసిన సిపిఎం రాష్ట్ర నాయకత్వం ఫలితంగా ఫార్మా భూసేకరణ నోటిఫికేషన్లు రద్దు చేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో రైతులు ప్రజలు ఏ సమస్యలు వచ్చిన ఈ రకంగా సంఘటితంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు.

ప్రవీణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు
చేసిన మానవతారాయ్‌కి నైతికత లేదు

- బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్

గరిడేపల్లి,నవంబర్ 29(నినాదం న్యూస్) : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మానవతారాయ్ కి నైతికత లేదని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు.శుక్రవారం హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక గొప్ప ఆలోచన కలిగిన నాయకుడని, గతంలో సెక్రటరీగా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలను ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకుల పాఠశాలలు చాలా తక్కువగా ఉన్నాయని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పించి వందల నూతన హాస్టల్స్ మంజూరు చేయించి,మైనారిటీ బీసీలకు కూడా వేరు వేరు హాస్టల్స్ ఉండేలా నూతన హాస్టల్స్ ను మంజూరు చేశారన్నారు.ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఇకనైనా నీ బుద్ధి మారకుంటే గురుకుల పాఠశాలలో చదివే పిల్లల తల్లిదండ్రులే నీకు సమయం చూసి బుద్ధి చెప్తారన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు పల్లెపంగు నాగరాజు,షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ టీచర్స్, లెక్చరర్ ఫోరం జిల్లా కార్యదర్శిగా రమణాచారి నియామకం

కరీంనగర్, నవంబర్ 29 (నినాదం న్యూస్) : తెలంగాణ టీచర్స్, లెక్చరర్ ఫోరం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చేన్నోజు రమణాచారి ని నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ, తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరిస్తానని. జిల్లా స్థాయిలో నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన టిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,మాసం రత్నాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సముద్రాల లింగారావు, జిల్లా అధ్యక్షులు వేముల సుదర్శన్ రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం రోజున రమణ చారి కి నియామక పత్రం రాష్ట్ర అధ్యక్షుడు తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జి లింగంపల్లి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, వాగేశ్వర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి సతీష్ గౌడ్, మానకొండూర్ మండల అధ్యక్షులు బొద్దుల శ్రావణ్ కుమార్, మిరియాల తిరుపతి, మానాల నరేష్, మనోజ్, చందు, శ్రీకర్, ఓంకార్, వెంకటేశం, తిరుపతి, అనిల్ లెక్చరర్లు పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం న్యూస్) : తెలంగాణ గౌడ సంఘం జమ్మికుంట మండల అధ్యక్షుడిగా ఎన్నికైన పంజాల అజయ్ గౌడును కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజాల అజయ్ తెలంగాణ గౌడ సంఘం నుండి జమ్మికుంట మండల అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. 87 ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గడ్డం దీక్షిత్ నాయకులు కిరణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు సృజనాత్మకతకు ప్రతీకలు

వెల్గటూర్, నవంబర్ 29(నినాదం న్యూస్): వివిధ రకాల కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలలు సృజనాత్మకతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం వెల్గటూరు ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వయం పాలనా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేయడంలో వారి సృజనాత్మకత బహిర్గతం అయిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని అభిలషించారు. మధ్యాహ్న భోజన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బంధెల అనిల్ కుమార్, ఉపాధ్యాయులు గోనె సత్యం, నరేష్ కుమార్, వీరాబత్తిని శ్రీనివాస్, గాజుల రమ్యశ్రీ, శ్రీలత, సీఆర్పి వెంకటేష్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

-సభ స్థలిని పరిశీలించిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

కరీంనగర్, నవంబర్ 29(నినాదం న్యూస్) కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ మైదానం సభ స్థలిలో భూమి పూజ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఊపాధ్యాయులు, ఎల్ఐసి ఉద్యోగులు, డాక్టర్లు లు వివిధ రంగాల ప్రముఖులు, భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఆయన వెంట రవీందర్ రెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్ ,మహిపాల్ రెడ్డి,యూత్ లీడర్ కోమటిరెడ్డి అశోక్ రెడ్డి, నవీన్ రెడ్డి ఉన్నారు.

జమ్మికుంట శివాలయంలో అన్నదానం

-స్నేహితుడి జ్ఞాపకార్థం మిత్రుల వితరణ

జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేన అశోక్ యాదవ్ ఇటీవల మృతి చెందారు. అశోక్ మృతితో అతని సన్నిహితులు శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మండల నాయకులు తోపాటు అశోకు స్నేహితులు గుర్రపు సంపత్ రెడ్డి బండారి బాలు కొడాలి సతీష్ ఎలబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా మధ్య తిరుగుతూ ఆకస్మికంగా మృతి చెందిన అశోక్ జ్ఞాపకార్థంగా పట్టణంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అశోక్ భౌతికంగా మా మధ్య లేనప్పటికీ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు.

షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

కరీంనగర్, నవంబర్ 29(నినాదం న్యూస్) ఈ నెల 29 నుండి డిసెంబర్ 1 వ తేదీ వరకు జాతీయ షూటింగ్ బాల్ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రం లోని బుద్ధగయ లో జరగనున్న 43వ సబ్ జూనియర్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థి రణవీర్ రాజ్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా లో జరిగిన 43 వ రాష్ట్రస్థాయి అండర్-16 బాలుర షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో రణవీర్ రాజ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా ఈ ప్రసాదరావు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపా ధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ,సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు యస్.రాజు, పండుగ సంతోష్ లు పాల్గొన్నారు.

ప్రభుత్వ మోసాలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలి

-జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం న్యూస్) : బిజెపి ముఖ్య కార్యకర్త ల సమావేశం శుక్రవారం హుజురాబాద్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేయడం జరిగిందని సంపత్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం డిసెంబర్ 2,3 తేదీలలో హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ రోజున హుజురాబాద్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలియజేయనున్నట్టు సంపత్ రావు తెలిపారు. బైక్ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం కోసం బిజెపి కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

కేసిఆర్ అనేది పేరు కాదు తెలంగాణ పోరు

- బిఆర్ఎస్ పార్టీకి జన్మనిచ్చిన పురుటి గడ్డ కరీంనగర్
- కరీంనగర్ సింహ గర్జనతోనే కేసిఆర్ దేశానికి పరిచయమయ్యారు
- తెలంగాణ ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ బేఖాతారు చేసింది
- రేవంత్ నీకు అధికారం ఉండొచ్చు కాని ప్రజల గుండెల్లో కేసిఆర్ అంటేనే అభిమానం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్, నవంబర్ 29(నినాదం న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి పునర్జన్మ ఇచ్చింది కరీంనగర్జిల్లా ప్రజలేనని, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అని తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగిం చారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నా రని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చి నోడు ఇవాళ మాట్లాడుతు న్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతు న్నారని అన్నారు.రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతు డు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు.కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్స వాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమల య్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ రాజ్యాసభ సభ్యుడు బండ ప్రకాష్, మాజీ ఎంఎ ఎల్ లు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ సివిల్ సప్లై చైర్మన్ రవీందర్ సింగ్, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

- రైతు పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

కరీంనగర్, నవంబర్ 29(నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రైతులకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మీడియా సమావేశం నిర్వహించి రైతులకు మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నాం.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మహాబుబూనగర్ జిల్లాలో పెద్ద ఎత్తున మూడు రోజుల పాటు రైతు సదస్సులు ఏర్పాటు చేశాం.అధికారంలోకి వచ్చిన పది నెలల్లో పద్దెనిమిది వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ నాలుగు లక్షల రైతులకు రేపు రుణమాఫీ చేయబోతున్నాం.సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ అందిస్తున్నాం ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతు భరోసా విషయంలో కూడా మంత్రివర్గ ఉప సంఘం వేసి అందరి అభిప్రాయాలు సేకరించారు వచ్చే జనవరి లోపు రైతు భరోసా విధివిధానాలు ప్రకటించి త్వరలోనే అది కూడా ఇస్తామని అన్నారు.రైతులు ఎవరు ఆధైర్య పడకుండా ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ఇంకా నాలుగు ఏండ్లలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

కరీంనగర్, నవంబర్ 29(నినాదం న్యూస్): సిపిఎం కరీంనగర్ జిల్లా10వ సభల సందర్భంగా ఈరోజు స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి కోతిరాంపూర్ లోని సిపిఎం కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకులు వర్ణ వెంకటరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ సభకు జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. జ్యోతి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నిరంకుశంగా వ్యవహరిస్తుందని, కులాల మధ్య మతాల మధ్య వైశాల్యాలు సృష్టిస్తూ మత కల్లోలాలకు దారితీస్తుందని అన్నారు. దేశంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని దీనికి ప్రధాన కారణం అన్నింటిని జిఎస్టి లోకి తీసుకొచ్చి పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ లోకి తీసుకురాకుండా రోజురోజుకు పెంచుతున్నారని దీని మూలంగా రవాణా రంగంపై ప్రభావం పడి నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం ధర్మం కోసం అని సూక్తులు చెప్పే బిజెపి దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ఎద్దేవా చేశారు. బేటి బచావో, బేటి పడావో అంటూనే భారతదేశానికి బంగారు పథకాలు అందించిన మహిళ రెజ్లర్లను బిజెపి ఎంపీ బ్రిజ్జిభూషన్ సింగ్ లైంగికంగా వేధించి, అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నీచ చరిత్ర బిజెపి ప్రభుత్వానిదని అన్నారు. రైతుల ఉద్యమానికి తలొగ్గిన నరేంద్ర మోడీ మీడియా ముందు కన్నీరు కార్చి లిఖితపూర్వకంగా హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి చేతులు దులుపుకున్నారని, ప్రయాణికులకు తగిన విధంగా బస్సులు పెంచాలని, రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు గ్యాస్ బండపై 500 సబ్సిడీ ఇస్తామని, మహిళలకు నెలకు 2500/-రూపాయలు ఇస్తామని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం శోచనీయం అన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యులు జే.వెంకటేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం,జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్, సుంకరి సంపత్,ఎడ్ల రమేష్,శీలం అశోక్, వెలమారెడ్డి రాజిరెడ్డి, జి.రాజేషం,నరేష్ పటేల్,మక్కపల్లి పూజ, నాయకులు పున్నం రవి, సిహెచ్ భద్రయ్య,గుండేటి వాసుదేవ్,వడ్ల రాజు, మాతంగి శంకర్,రాయికంటీ శ్రీనివాస్, శ్రీరాముల నారా యణ, కనకం దుర్గాప్రసాద్,పుల్లెల మల్లయ్య పాల్గొన్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణం కోసం రూ.2 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి

జగిత్యాల, నవంబర్ 29(నినాదం న్యూస్): పట్టణ ప్రజల ఆహ్లాదకరమైన వాతావరణం కోసం రూ. 2 కోట్ల తో అంబారిపేట సమీపంలో అర్బన్ పారెస్ట్ అభివృద్ధి చేస్తున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెల్లడించారు.జగిత్యాల పట్టణ 25 వ వార్డులో 10 లక్షలతో, 10 వ వార్డు లింగంపేటలో 8 లక్షల తో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పరిసర గ్రామాలు,శివారు ప్రాంతాలు మున్సిపల్ లో కలపడం జరిగిందన్నారు. టి ఆర్ నగర్,శంకుల పల్లి,గోవింద్ పల్లి,లింగం పేట,తదితర ప్రాంతాల్లో కోట్లలో నిధులు మంజూరు చేసి ఆయా ప్రాంతాల అభివృద్ధి కి కృషి చేశామన్నారు.లింగం పేట బస్తీ దవాఖానా మంజూరు అయిందని,టెండర్ ప్రక్రియ నడుస్తోందన్నారు. పట్టణంలో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు చేశామన్నారు. వైకుంఠ దామలకు సైతం నిధులు మంజూరు చేసి,అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తామని వెల్లడించారు.పట్టణం లో 12 జోన్ లను,120 పైగా సర్వే నెంబర్ లను మార్చడం వల్ల ప్రజలకు ఉపయోగంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగభూషణం,కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు ఆరుముల్ల నరసమ్మ పవన్, సిరికొండ భారతి రాజయ్య, దుమాల రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, నర్సయ్య, రాజేశం, రాకేశ్,కిషోర్,చిరంజీవి,నరేశ్,ఎ ఈ శరణ్, కౌన్సిలర్లు వార్డు నాయకులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలను స్వాగతిస్తున్నాం

కరీంనగర్, నవంబర్ 29(నినాదం న్యూస్): ఈ మధ్యకాలంలో అక్కడక్కడ గురుకుల తో పాటు, హై స్కూల్ లలో, సంక్షేమ హాస్టల్లలో ఫుడ్ పాయిజన్ కావడం ను సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకొని గురువారం జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ లో మాట్లాడి అనేక సూచనలు చేయడాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవరత్న అవార్డు గ్రహీత , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మొగురం రమేష్ స్వాగతిస్తున్నామన్నారు.అలాగే జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం.హర్షనీయమన్నారు. అలాగే గురుకులాల్లో పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలని దృఢ సంకల్పంతో సీఎం ఉండడం ను పేరెంట్స్ స్వాగతిస్తు న్నారని తెలిపారు.గురుకులాల పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలని వారికి కడుపునిండా భోజనం పెట్టాలని గొప్ప మనసుతో 40% మెనూను పెంచిన సిఎం రేవంత్ రెడ్డి చాలా మనసున్న గొప్పవాడు అన్నారు. ఎక్కడైనా అధికారులు తప్పులు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనడం కూడా మంచిదేనన్నారు. ఎందు కంటే నిర్లక్ష్యంతో విద్యార్థులు ప్రాణాలు బలి అవుతున్నాయాన్నారు.

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పత్తి గరిష్ట ధర రూ. 7000

జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం న్యూస్): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం 20 వాహనాల్లో 127 క్వింటాళ్ల విడి పత్తిని రైతులు విక్రయానికి తీసుకురాగా క్వింటాల్ పత్తి గరిష్ట ధర రూ 7000, మోడల్ ధర రూ 6900, కనిష్ట ధర రూ 6600 ధరలు చెల్లించి ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు.13 మంది రైతులు 18 క్వింటాళ్ల పత్తిని బస్తాల్లో తీసుకురాగా గరిష్ట ధర రూ 6700, మోడల్ ధర రూ 6600,కనిష్ట ధర రూ రూ 6300 పలికింది. రైతులు పత్తిని ఎండబెట్టి నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం రైతులకు సూచించారు.30న శనివారం రోజున మార్కెట్ యార్డ్ కు సెలవు. డిసెంబర్1న ఆదివారం రోజున మార్కెట్ కు సాధారణ సెలవు. డిసెంబర్ 2న సోమవారం రోజున మార్కెట్ పునఃప్రారంభం అవుతుందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం తెలిపారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక

జగిత్యాల, నవంబర్ 29(నినాదం న్యూస్): పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో శుక్రవారం జగిత్యాల అర్బన్, రూరల్ మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిషన్ కాంపౌండ్ లోని సి ఎస్ ఐ వెస్లీ చర్చిలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొనలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్రేట్ చైర్మన్, వెస్లీ చర్చ్ ఆలయ గురువు రైట్ రెవ జీవరత్నం, జాన్సన్ తదితర సభ్యులు వెంట ఉన్నారు.

బాలికను లైంగికంగా వేధించిన కేసులలో నిందితునికి 2 ఏళ్ల జైలు

-ఎస్పీ అశోక్కుమార్

జగిత్యాల, నవంబర్ 29(నినాదం న్యూస్): పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మైనర్ బాలికను నిందితుడు ఎదుల ప్రభాకర్ అలియాస్ ప్రవీన్ అనే వ్యక్తి లైంగికంగా వేధించిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసు అధికారులు ఆధారాలు సమర్పించగా పి.పి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితుడికి 2 ఏళ్ల జైలు శిక్ష, రూ 2000 జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేసు లో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పీపీ రామక్రిష్ణ రావు, ఎస్సై లు నవత , రవికిరణ్,సి యం ఎస్ ఎస్.ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, కానిస్టేబుల్స్ కిరణ్, రాజు లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

కరీంనగర్, నవంబర్ 29(నినాదం న్యూస్): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించా లన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.

బాదంపప్పు, పల్లీలు.. రెండింటిలో ఏవి తినాలి..?

బాదంపప్పు, పల్లీల్లో అనేక అద్భుతమైన పోషకాలు ఉంటాయన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ రెండింటిలోనూ ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. పైగా ఆరోగ్యకరం కూడా. కనుక చాలా మంది స్నాక్స్ రూపంలో ఈ రెండింటినీ తింటుంటారు. బాదంపప్పును నానబెట్టి తింటారు. పల్లీలను నానబెట్టి లేదా వేయించుకుని తింటారు. అధిక బరువు తగ్గాలని చూసే వారు కూడా ఆరోగ్యవంతమైన స్నాక్స్‌లాగా ఈ రెండింటిని తింటుంటారు. ఇవి ఎంతో రుచిగా కూడా ఉంటాయి. కనుక ఆరోగ్యపరంగా కూడా లాభాలు ఉంటాయి కాబట్టి చాలా మంది వీటిని స్నాక్స్ రూపంలో తింటుంటారు. అయితే బాదంపప్పు, పల్లీల్లో.. రెండింటిలో ఏవి మంచివి.. అని చాలా మందికి సందేహం వస్తుంది. దీనికి న్యూట్రిషనిస్టులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రోటీన్లు..
పల్లీలు, బాదంపప్పులో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా ఈ రెండింటిలో బి విటమిన్లతోపాటు విటమిన్ ఇ కూడా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోజుకు గుప్పెడు బాదంపప్పులను తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ ఇలో దాదాపుగా 45 శాతం వరకు లభిస్తుంది. కనుక విటమిన్ ఇ అధికంగా కావాలంటే బాదంపప్పును తినాల్సి ఉంటుంది. ఇక ప్రోటీన్ల విషయానికి వస్తే పల్లీలు, బాదంపప్పు రెండింటిలోనూ ప్రోటీన్లు అధికంగానే ఉంటాయి. బాదంపప్పులో అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. అయితే ప్రోటీన్ల విషయానికి వస్తే బాదంపప్పు కన్నా పల్లీల్లోనే ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. 100 గ్రాముల బాదంపప్పు ద్వారా 21 గ్రాముల ప్రోటీన్లు లభిస్తాయి. అదే 100 గ్రాముల పల్లీల ద్వారా 24.4 గ్రాముల ప్రోటీన్లు లభిస్తాయి. కనుక ప్రోటీన్ల కోసమే అయితే పల్లీలను తినవచ్చు.

కొవ్వులు..
ఇక శాచురేటెడ్ కొవ్వుల విషయానికి వస్తే పల్లీల్లో ఇవి ఎక్కువగా, బాదంపప్పులో తక్కువగా ఉంటాయి. పల్లీలతో పోల్చినప్పుడు శాచురేటెడ్ కొవ్వులు బాదంపప్పులో 51 శాతం మేర తక్కువగా ఉంటాయి. అయితే ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులే. కనుక బరువు తగ్గాలనుకునే వారు లేదా కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు పల్లీలకు బదులుగా బాదంపప్పును తింటే మేలు జరుగుతుందని చెప్పవచ్చు. ఇక క్యాలరీల విషయానికి వస్తే ఈ రెండింటిలోనూ ఎక్కువగానే ఉంటాయి. పల్లీల్లో 100 గ్రాములకు 567 క్యాలరీలు లభిస్తాయి. బాదంపప్పు అయితే 100 గ్రాములకు 579 క్యాలరీలు లభిస్తాయి. అంటే రెండింటితోనూ దాదాపుగా సమానంగా శక్తి లభిస్తుందన్నమాట. కనుక శక్తిని కోరుకునేవారు పల్లీలు లేదా బాదంపప్పు వేటినైనా తినవచ్చు.

విటమిన్లు..
విటమిన్ల విషయానికి వస్తే పల్లీల్లో అధికంగా విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు బి1, బి3, బి5, బి6 లతోపాటు ఫోలేట్ కూడా పల్లీల్లో అధికంగా ఉంటుంది. బాదంపప్పులో విటమిన్ బి2, విటమిన్ ఇ, ఎ అధికంగా ఉంటాయి. అయితే ఈ రెండు రకాల నట్స్‌లోనూ మనకు విటమిన్లు సి, డి, కె, బి12 లభించవు. కానీ బి విటమిన్లను కావాలని అనుకునేవారు పల్లీలను తినడం మంచిది. అదే విటమిన్ ఇ, ఎ కోసం బాదంపప్పును తినడం మంచిది. అయితే రెండు రకాల నట్స్ మన ఆరోగ్యానికి మంచి చేస్తాయి. రెండూ దాదాపుగా సమానమైన లాభాలనే అందిస్తాయి. కానీ పైన చెప్పినట్లుగా కొన్ని ప్రత్యేక అవసరాల కోసం అయితే సూచించిన విధంగా ఈ రెండింటిని తీసుకోవాలి. లేదా సాధారణంగా అయితే రెండింటిలో వేటిని తిన్నా లాభాలను పొందవచ్చు. కానీ వీటిని రోజుకు గుప్పెడు కన్నా ఎక్కువగా తినరాదు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సి ఉంటుంది.

పేగుల్ని క్లీన్ చేసే డ్రింక్స్..

ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యంగా ఉండాలంటే గట్ హెల్త్ ఎంతో కీలకం. మనం తినే ఆహారాన్ని జీర్ణం చేయడంతో పాటు శరీరానికి అవసరమైన పోషకాలన్ని అందిస్తుంది గట్. అంతేకాకుండా వ్యర్థ మలిన పదార్థాల్ని కూడా బయటకు పంపిచేస్తుంది. పేగులు ఆరోగ్యంగానే ఉంటేనే ఓ వ్యక్తి ఎలాంటి సమస్య లేకుండా ఉంటాడు. పేగులు అనారోగ్యంగా ఉంటే జీర్ణక్రియ సమస్యలు ఎదురయ్యే ప్రమాదముంది. దీంతో కడుపు సమస్యలతో పాటు ఇమ్యూనిటీ పవర్ కూడా తగ్గుతుంది.

రోగనిరోధక శక్తి తగ్గితే రకరకాల వ్యాధుల బారిన పడే ప్రమాదముంది. అంతేకాకుండా అన్ హెల్తీ గట్ కారణంగా పెద్ద పేగుల్లో వాపు, ఎండో క్రైన్ సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదముంది. అందుకే పేగుల్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలి. పేగులకు హాని చేసే ఫుడ్స్ తీసుకోకూడదు. అంతేకాకుండా కొన్ని డ్రింక్స్ తాగడం వల్ల పేగుల్ని శుభ్రపర్చుకోవచ్చు. ఆ డ్రింక్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.

ఉసిరి రసం..
ఉసిరి రసం లేదా జ్యూస్‌లో అనేక పోషకాలు, విటమిన్లు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ఉసిరి రసం రోజూ తాగితే ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీంతో కణాల ఆరోగ్యం ఇంప్రూవ్ అవుతుంది. ఉసిరి రసంలో ఉండే ఫైబర్ పేగు కదిలికల్లో సాయపడుతుంది. దీంతో.. పేగులు ఆరోగ్యంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

మజ్జిగ..
మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి కడుపులో బ్యాక్టీరియా సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. మజ్జిగ కడుపుని చల్లబరుస్తుంది. పేగుల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మజ్జిగ జీర్ణ ఎంజైమ్‌లను క్రమబద్ధీకరిస్తుంది. రోజూ మజ్జిగ తాగడం వల్ల పేగులు క్లీన్ అవుతాయని నిపుణుల అభిప్రాయపడుతున్నారు.

చలికాలంలో పోషకాల లోపం..

శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడాన్ని థర్మోగ్రూలేషన్ అంటారు. ఐరన్, విటమిన్ B12, ఫోలేట్ వంటి విటమిన్ల, పోషకాల లోపం థర్మోగ్రూలేషన్‌కు ఆటంకం ఏర్పరుస్తాయి. శరీరానికి కావాల్సిన విటమిన్లు, పోషకాలు అందకపోవడాన్ని లోపం అంటారు. ఈ విటమిన్ల లోపం కారణంగా శరీరం వేడిని నిర్వహించే సామర్థ్యం తగ్గిపోతుంది. దీంతో.. కొందరు ఎక్కువ చలిని ఫీల్ అవుతారు.

ఐరన్ లోపం..

శరీరంలో హిమోగ్లోబిన్ తయారు కావాలంటే ఐరన్ అవసరం. హిమోగ్లోబిన్ ఎర్రరక్తకణాలకు ప్రోటీన్, శరీరానికి ఆక్సిజన్ అందించడానికి పనిచేస్తుంది. ఆక్సిజన్ సరిగ్గా అందకపోతే కండరాలు, కణజాలాలు అవసరమైన వేడిని ఉత్పత్తి చేయలేవు. దీనిని ఐరన్ డెఫిషియన్సీ అనీమియా అంటారు. ఇది జలుబు, అలసట, బలహీనత వంటి సమస్యల్ని కలిగిస్తుంది. ది లాన్సెట్ హెమటాలజీలో జరిపిన ఒక అధ్యయనంలో ఐరన్ లోపం ఉన్నవారు రక్తంలో ఆక్సిజన్ ప్రవాహాన్ని తగ్గడం వల్ల ఎక్కువ చలిని ఫీల్ అవుతున్నారని వెల్లడైంది.

విటమిన్ B12 లోపం..

శరీరంలో ఎర్ర రక్త కణాలు, మెదడు యొక్క సరైన పనితీరుకు విటమిన్ B12 చాలా ముఖ్యమైనది. దీని లోపం వల్ల శరీరంలో ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు ఏర్పడకుండా అడ్డంకి ఏర్పడుతుంది. విటమిన్ B12 లోపం రక్తహీనతకు కారణమవుతుంది. దీంతో చేతులు, కాళ్ళ వంటి శరీర భాగాలలో ఎక్కువ చల్లదనం కలుగుతుంది. శరీరంలో ఆక్సిజన్ ప్రసరణలో సమస్యలు కలుగుతాయి. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన నివేదిక ప్రకారం.. %దీ%12 లోపం వల్ల థర్మోగ్రూలేషన్ బలహీనపడుతుంది. దీంతో చలి సున్నితత్వం ఏర్పడుతుంది.

ఫోలేట్ (విటమిన్ B9) లోపం..

ఫోలేట్, అంటే విటమిన్ B9, విటమిన్ B12తో పాటు ఎర్ర రక్త కణాలను ఏర్పరుస్తుంది. ఒకవేళ ఫోలేట్ లోపం ఉంటే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. దీని కారణంగా చలి, అలసట రక్త ప్రసరణలో సమస్యలు తలెత్తుతాయి. బ్రిటిష్ మెడికల్ జర్నల్

ప్రకారం, ఫోలేట్ లోపం ఉన్నవారిలో చలిగా అనిపించడం వంటి ఆక్సిజన్ లోపానికి సంబంధించిన లక్షణాలు సాధారణం. ఫోలేట్ పొందడానికి, ఆకు కూరలు, బీన్స్, సిట్రస్ పండ్లను తినాలని నిపుణులు సూచిస్తున్నారు.

విటమిన్ సి లోపం..

చర్మ ఆరోగ్యానికి విటమిన్ సి ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. అయితే, విటమిన్ సి లోపం వల్ల కొందరికి చలి ఎక్కువగా అనిపించవచ్చు. ఐరన్ లోపం ఎంత ప్రమాదకరమో మీకు తెలుసు. కానీ చాలా సార్లు తగినంత విటమిన్ సి తీసుకోకపోతే.. ఐరన్ లోపం కూడా వస్తుంది. శరీరంలో ఐరన్ గ్రహించడానికి విటమిన్ సి అవసరం. విటమిన్ సి లోపం వల్ల రక్తహీనత వస్తుంది. దీంతో తరుచుగా జలుబు సమస్యలతో బాధపడతారు.

వైద్యుణ్ని సంప్రదించండి..
మీరు కూడా శరీరంలో అధిక చలిని అనుభవిస్తే వెంటనే వైద్యుణ్ని సంప్రదించడం ఉత్తమం. ఇది హైపోథైరాయిడిజం, రేనాడ్స్ వ్యాధి లేదా తీవ్రమైన పోషకాహార లోపాల సంకేతం కావచ్చు. రక్త పరీక్ష ద్వారా శరీరంలో ఏ లోపం ఉందో చెబుతారు. శరీరంలో ఐరన్, విటమిన్ బి12, ఫోలేట్ లేదా విటమిన్ సి లోపం ఉందో లేదో రక్త పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చు.

అమెజాన్ బ్లాక్ ఫ్రైడే ఆఫర్లు..

ఈ బ్యాంకుల కార్డులపై 10 శాతం డిస్కౌంట్..!

నినాదం మార్కెట్

ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ బ్లాక్ ఫ్రైడే సేల్ ప్రారంభమైంది. శుక్రవారం నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకూ ఈ సేల్ కొనసాగు తుంది. అమెరికాలో షాపింగ్ సీజన్ ప్రారంభానికి సూచికగా బ్లాక్ ఫ్రైడే సేల్ నిర్వహిస్తారు. దేశీయంగా నాలుగు రోజుల పాటు సాగే బ్లాక్ ఫ్రైడే సేల్ లో స్మార్ట్ ఫోన్లు, టీవీలు, ఇతర గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తులపై అమెజాన్ ఆకర్షణీయ ఆఫర్లు అందిస్తున్నది.

శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఫోన్ ఎంఆర్పీ రూ.1,24,999 కాగా, ఆఫర్ కింద రూ.74,999లకే అందుబాటులోకి వస్తుంది. ఆపిల్, ఐక్యూ, వన్‌ప్లస్, రియల్‌మీ, రెడ్‌మీ, టెక్నో స్మార్ట్ ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ వస్తువులపై 40 శాతం నుంచి 75 శాతం వరకూ డిస్కౌంట్ ఇస్తున్నట్లు అమెజాన్ వెల్లడించింది. ఎయిర్ కండీషనర్లపై 65 శాతం డిస్కౌంట్ అందిస్తోంది. ఆపిల్ మ్యాక్ బుక్ ఎయిర్ ఎం1-2020 లాప్ టాప్ ఎంఆర్పీ ధర రూ.89,900 కాగా, ఆఫర్ కింద రూ.59,990లకు లభిస్తుంది. యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, వన్ కార్డు, హెచ్డీఎఫ్సీ బ్యాంకు కార్డులపై పది శాతం డిస్కౌంట్ అందిస్తోంది.

భారీగా పెరిగిన బంగారం ధరలు..!

దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు దోబూచులాడుతున్నాయి. ఒకరోజు ధర పెరిగితే, మరొక రోజు తగ్గుముఖం పడుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.700 వృద్ధితో రూ.79,400 పలికింది. అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా దేశీయంగా స్థానిక జ్యువెల్లరీల నుంచి తాజా కొనుగోళ్ల మద్దతు లభించడంతో బంగారం ధర పెరిగింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 పెరిగి రూ.79 వేలు పలికింది.

గురువారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.78,700 వద్ద స్థిర పడింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.78,300 పలికింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.1,300 వృద్ధితో రూ. 92,200 వద్ద నిలిచింది. గురువారం రూ.4,900 పతనమై రూ.90,900 లకు పరిమితమైంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.602 వృద్ధి చెంది రూ.76,326లకు చేరుకున్నది.

కిలో వెండి కాంట్రాక్ట్స్ డిసెంబర్ డెలివరీ ధర రూ.1,049 పుంజుకుని రూ.89,051లకు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఔన్స్ ధర 20.60 డాలర్లు వృద్ధితో 2,685 డాలర్లకు చేరుకున్నది. ఔన్స్ వెండి ధర 1.94 శాతం పెరిగి 31.15 డాలర్లు పలికింది.

ఇన్వెస్టర్లు వచ్చేవారం యూఎస్ ఫెడ్ రిజర్వ్ సమీక్షపై దృష్టి సారిచారని అబాన్స్ హెల్డింగ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.

రిలయన్స్.. ఎయిర్‌టెల్ దన్నుతో లాభాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం పాజిటివ్ నోట్‌తో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 703.38 పాయింట్లు లాభంతో 79,747.12 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 79,923.90 పాయింట్ల నుంచి 79,026.18 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 216.95 పాయింట్లు పుంజుకుని 24,131.10 పాయింట్ల వద్ద ముగింది.ఎన్ఎస్ఈ-50లో 43 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. భారతీ ఎయిర్ టెల్, సిప్లా, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్జూమర్ స్టాక్స్ 4.40 శాతం వరకూ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరాం ఫైనాన్స్, హీరో మోటో కార్ప్, హెచ్డీఎఫ్సీ లైఫ్, నెస్లే ఇండియా 1.35 శాతం వరకూ నష్టపోయాయి. ఇదిలా ఉంటే రిలయన్స్ షేర్ 1.63 శాతం లాభంతో ముగిసింది.నిఫ్టీ మిడ్ క్యాప్ 0.16 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.75 శాతం వృద్ధి చెందాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ మినహా అన్ని ఇండెక్సులు లాభ పడ్డాయి. నిఫ్టీ ఫార్మా 2.35 శాతం, నిఫ్టీ హెల్త్ కేర్ 2.04శాతం లాభాలతో ముగిశాయి.బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో భారతీ ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఆల్ట్రా టెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ లాభ పడితే, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్ నష్టాలతో స్థిర పడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర 72.67 డాలర్లు, ఔన్స్ బంగారం 2662 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

ఒక్కరోజులో 21 శాతం పెరిగిన అదానీ స్టాక్..

ఇన్వెస్టర్లపై కాసుల వర్షం.. కారణం ఇదే!

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం సెషన్లో మంచి లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 700 పాయింట్లు, నిఫ్టీ 200 పాయింట్లకుపైగా లాభం నమోదు చేశాయి. హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు పుంజుకున్నాయి. ఇదే సమయంలో అమెరికాలో కేసుపై అదానీ గ్రూప్ క్లారిటీ ఇచ్చిన నేపథ్యంలో ఆ గ్రూప్ స్టాక్స్ భారీగా పుంజుకుంటున్నాయి. నవంబర్ 29 సెషన్లో ఒక స్టాక్ 21 శాతానికిపైగా పెరిగింది.

భారత దిగ్గజ వ్యాపారవేత్త, రెండో అత్యంత ధనవంతుడు గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై అమెరికాలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అదానీ గ్రూప్ స్టాక్స్ ఇటీవల భారీగా పడిపోయాయి. వరుస సెషన్లలో పెద్ద మొత్తంలో ఇన్వెస్టర్లకు నష్టాల్ని మిగిల్చాయి. తర్వాత.. అదానీ గ్రూప్ ఈ మోసం, లంచం ఆరోపణల్ని ఖండించింది. ఇవన్నీ నిరాధారమైనవని.. న్యాయపరంగా ముందుకెళ్తామని స్పష్టం చేసింది. మళ్లీ అదానీ గ్రూప్ సబ్సిడరీ అదానీ గ్రీన్ ఎనర్జీ కూడా వేరే ప్రకటన వెలువరించింది. వీరిపై లంచం, అవినీతి అభియోగాలు నమోదైనట్లు వస్తున్న కథనాల్ని తిరస్కరిస్తున్నట్లు పేర్కొన్న ఈ సంస్థ.. వీరు సెక్యూరిటీస్‌కు సంబంధించిన మోసం ఆరోపణలు మాత్రమే ఎదుర్కొంటున్నారని వెల్లడించింది.

సంస్థ క్లారిటీ ఇచ్చిన నేపథ్యంలో అదానీ షేర్లు.. గత రెండు రోజులుగా మళ్లీ దూసుకెళు ్తన్నాయి. కొన్ని స్టాక్స్ 20 శాతానికిపైగా పెరగ్గా.. ఇంకొన్ని 10 శాతం, 15 శాతం, 20 శాతం ఇలా పుంజుకొని ఇన్వెస్టర్లకు లాభాలు అందించాయని చెప్పొచ్చు. తాజాగా.. శుక్రవారం సెషన్లోనూ అదానీ గ్రూప్ షేర్లు చాలా వరకు సానుకూలంగానే కదలాడాయి. %దీజు% లో.. అదానీ గ్రీన్ ఎనర్జీ షేరు

ఒక్కరోజులోనే (నవంబర్ 29న) 21.72 శాతం పుంజుకుంది. ఇంట్రాడేలో ఒక దశలో ఏకంగా 26 శాతం వరకు పెరిగిన ఈ స్టాక్.. చివరకు 21.72 శాతం లాభంతో రూ. 1324.55 వద్ద సెషన్ ముగించింది. నవంబర్ 28న రూ. 1088.20 వద్ద ముగియగా.. శుక్రవారం రోజు రూ. 236.35 పెరిగింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ. 2.06 లక్షల కోట్లకు చేరింది. ఈ క్రమంలోనే ఈ స్టాక్‌లో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులకు మంచి లాభాలు వచ్చాయని చెప్పొచ్చు.

ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 2173.65 కాగా.. కనిష్ట విలువ రూ. 870.90 గా ఉంది. ఈ స్టాక్ నెల రోజుల వ్యవధిలో మాత్రం 19 శాతం పడిపోగా.. 6 నెలల్లో 29 శాతానికిపైగా నష్టపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు కూడా 17 శాతానికిపైగా నష్టపోయింది. అదానీ గ్రూప్ క్లారిటీ ఒక కారణం కాగా.. ఈ ఆరోపణల తర్వాత కూడా అదానీ గ్రూప్‌పై పెద్ద పెద్ద ఇన్వెస్టర్లు నమ్మకం ఉంచడం మరో కారణమని తెలుస్తోంది. ఇంకా రానున్న 12 నెలల్లో తమ కంపెనీలకు కావాల్సినంత మూలధన నిధులు ఉన్నాయని.. వీటితో అప్పులు కూడా తీర్చొచ్చని వెల్లడించింది. దీంతో షేర్లు పుంజుకుంటున్నాయి.

శుక్రవారం సెషన్లో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు కూడా 15 శాతానికిపైగా పెరిగింది. అంబుజా సిమెంట్స్ స్టాక్ 4 శాతానికిపైగా పెరిగింది. అదానీ పోర్ట్స్, ఏసీసీ, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు ఒక శాతానికిపైగా పెరిగాయి. అదానీ విల్మర్, %చీణుఎ% ఫ్లాట్‌గా ముగియగా.. అదానీ పవర్ స్వల్ప నష్టాలు నమోదు చేసింది.

గ్రాండ్ టెస్ట్ ఐఐటి విజేతలకు బహుమతులు

8 ఇంక్లైన్ కాలనీ, నవంబర్ 29(నినాదం న్యూస్):

8వ కాలనీ స్పందన మోడల్ స్కూల్లో ఇటీవల జరిగిన హైదరాబాద్ వారు నిర్వహించిన ఐఐటి గ్రాండ్ టెస్ట్-1 విజేతలు విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం రామగుండం మేయర్ డాక్టర్ బింగి అనిల్ కుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేందుకు విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ప్రయత్నం చేయాలని అలాగే ప్రతిరోజు ఆరోగ్యం వ్యాయామం తప్పనిసరిగా చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఐఐటీ గ్రాండ్ టెస్ట్ లో మొదటి ర్యాంకు రెండో ర్యాంకు సాధించిన 9వ తరగతి చెందిన నిజాముద్దీన్, వైష్ణవి, 8వ తరగతి చెందిన మనశ్విని, శివసాత్విక్ ఏడవ తరగతికి చెందిన యశ్వంత్ ,విష్ణు తేజ, ఆరో తరగతికి చెందిన అశ్విన్ ప్రీతం, మోసం, శ్రీ విష్ణి, శ్రీ లాస్య కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ కిషన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సి పాల్ రవీందర్ రావు, ఇన్చార్జ్ కె. వనిత, రిజ్వానా, మాధవి, కల్పనా, వనిత, సుకన్య, పి ఈ టి హరిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులకి ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ

గోదావరిఖని నవంబర్ 29 (నినాదం న్యూస్):

స్థానిక ఎన్టిపిసి టౌన్షిప్ లోని, శ్రీ చైతన్య హై స్కూల్, విద్యార్థులు ఎఫ్ సి ఐ రోడ్డు చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించవలసిందిగా మరియు ట్రాఫిక్ సిగ్నల్ రూల్స్ పాటిస్తూ వాహనాలను సురక్షితంగా నడపవలసిందిగా సూచించారు. ర్యాలీలో విద్యార్థులు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించని వారికి పుష్పగుచ్చాలు అందిస్తూ ట్రాఫిక్ నియమాల గురించి తెలియజేయడం జరిగింది. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నమ్రత, ఏవో నరేంద్ర కుమార్, డీన్ అనిల్ కుమార్, ఇన్చార్జి శైలజ, పి.ఈ.టి శృతి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం
- రైతుల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

గోదావరిఖని నవంబర్ 29 (నినాదం న్యూస్):

అంతర్గాం మండలం గోలివడా వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నాం. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నాం రైతులు భరోసాగా ఉంటున్నాం, దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కాత్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని నవంబర్ 29 (నినాదం న్యూస్):

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 39 వ డివిజన్ కు సంబంధించిన ఇంచార్జి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెంద్రం రాజీ రెడ్డి ఆధ్వర్యంలో పలు సమస్యలను వివరించారు .ఆ వెంటనే ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్పందిస్తూ మీ ప్రాంత అభివృద్ధి నా బాధ్యత, మీకు నేను ఉన్న, మీరు ఏదైతే సమస్యలు చెప్పారో అవన్నీ అతి త్వరలోనే చేపడుతామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే.ఇవ్వే కాకుండా ఇంకా 39 వ డివిజన్ అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రం రాజీ రెడ్డి మరియు సుమారుగా 100 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్స్ అందజేత

-సైబర్ నేరాలపై అవగాహన

పెద్దపల్లి,నవంబర్ 29(నినాదం న్యూస్):

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువు తున్న విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్స్ అందజేశారు. గాయత్రీ విద్యార్థులు జి.అంజలి, ఏ.పూజిత, ఏ,, రోహిత్ ఇండియ పోస్ట్ పేమెం ట్ బ్యాంక్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు.దీనిలో భాగంగా ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే.శ్రీనివాస్,కళాశాల కరెస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందించి వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ,విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంచుకోని అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్స్ పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజుల్లో మొబైల్ ఫోన్లో జరిగే అన్ని మోసాల గురించి, అనేక యాప్లలో బెట్టింగ్ వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేశారు.సైబర్ క్రైమ్ గురించి అందరికీ తెలియజేసి, అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పెద్దపల్లి,సిహెచ్ వెంకటేష్,శ్రీధర్,సంతోష్ కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- ముర్మూర్ కస్తూరిభా హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్
- వంట గదులను తిరుగుతూ వండిన వంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

గోదావరిఖని నవంబర్ 29 (నినాదం న్యూస్): ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో కొద్దీ మద్ది కుట్రదారుల వలన జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు రామగుండం నియోజకవర్గంలో ఉన్న వివిధ హాస్టళ్లలో జరగకుండా, ముందుస్తు చర్యలు చేపట్టారు ఎమ్మెల్యే ఈ సందర్భంగా మూర్మూర్ కస్తూరి భా హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి , విద్యార్థులకు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులకు , హాస్టళ్లలో వంటలు చేస్తున్న సిబ్బందికి తగు సూచనలను చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని, పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించాలని ఎమ్మెల్యే కస్తూరి భా ప్రిన్సిపల్ కి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల కోసం అనేక సానుకూల నిర్ణయాలను తీసుకుంటున్న ప్పటికీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే వారిపై కఠినంగా వ్యవహరిం చాలని ఎమ్మెల్యే తెలియజే యడంజరిగింది.రాష్ట్రంలో కొన్ని గురుకులాల్లో వరుస ఘటనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిపై చర్యలు చేపట్టింది. గురుకులాలు, ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్?వాడీలు, ఆసుపత్రుల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఫుడ్‌సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసింది. ఫుడ్ సేఫ్టీ కమిషనర్, ఘటన జరిగిన శాఖ అధిపతి లేదా అదనపు డైరెక్టర్, ఆ శాఖ జిల్లా అధికారులను టాస్క్?ఫోర్స్?లో సభ్యులుగా నియమించింది. ఆహారం కల్తీ జరిగినప్పుడు తనిఖీ చేసి, కారణాలతో పాటు బాధ్యులను గుర్తించి ఈ కమిటీ నివేదిక ఇవ్వాలని సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.ప్రతీ విద్యా సంస్థలో హెడ్ మాస్టర్, ఇద్దరు సిబ్బందితో ఫుడ్?సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సీఎస్, కు ఆదేశించారు. ఈ కమిటీ వంటగదిలో పరిశుభ్రత పరిశీలించిన తర్వాతే వంట చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. వంట పూర్తయ్యాక ఫుడ్ సేఫ్టీ అధికారులు తిని పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని స్పష్టం చేసింది.మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. పర్యవేక్షకులు కూడా పిల్లలకు భోజనం పెట్టే ముందు, వంటగదిని తనిఖీ చేసి, భోజనం రుచి చూడాలని ప్రభుత్వం ఆదేశించింది.ఈ కార్యక్రమంలో అంతర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

స్వరాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర కీలకం

- కీలకమైన రోజు కేసీఆర్ దీక్ష దివస్‌గా నిర్వహించుకుంటున్నాం
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి,నవంబర్ 29(నినాదం):
స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఉద్యమమే కీలకమైన మలుపు తిప్పిన రోజు అని,నవంబర్ 29 న తెలంగాణ సాధన కోసం కేసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.దీక్షా దివాస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఇంచార్జ్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి,రామగుండం మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి,కోరుకంటి చందర్,మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ తో కలిసి మాట్లాడారు.కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడోనని నినదించి 11 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఉద్యమాన్ని విజయ తీరాలకు మరల్చిన కల్వకుంట చంద్రశేఖర్ రావు స్వరాష్ట్ర ఉద్యమ చరిత్రగా నిలిచారాన్నారు.తెలంగాణ ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్యలకు స్వరాష్ట్ర సాధనే పరిష్కారమని అసెంబ్లీ సాక్షిగా చెప్పి డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు.2001 నుండి తెలంగాణ వచ్చేవరకు ఎన్నో ఉద్యమాలు కార్యక్రమాలు కట్టలు తెగుతున్న ప్రజా ఆగ్రహాన్ని ప్రజా సంఘాలు,ఉద్యమ కారులతో కలిసి ప్రభుత్వాన్ని రాజకీయ ప్రక్రియగా మర్చి కేంద్రం మెడలు వంచి స్వరాష్ట్ర లక్ష్యాన్ని నేరవేర్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణలో భీడు భూములు, వలసలు,ఆకలి చావులు ఉండేవన్నారు.కెసిఆర్ ఆ రోజు ఒక మాట చెప్పిండ్రు ఈ ఉద్యమాన్ని అనేక మంది చేసిండ్రు కాని విఫలమయ్యారన్నారు. అధికారంలో ఉన్న ఆంధ్ర పాలకులు అనచివేసిండ్రు అప్పటికే 1969 ఉద్యమంలో చేదు అనుభవం 371 మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకుంది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఇక చేసే ఉద్యమం శాంతియుతంగా ముందుకు పోవాలని, మడమ తిప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొవలనే ఉద్దేశంతోనే అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.అందులో భాగంగానే మానవహారం,చలో ఢిల్లీ,రాజీవ్ రహదారి దిగ్బంధం, వంటావార్పు, రైలు రోకో కార్యక్రమం,సకలజనుల సమ్మె, అందులో భాగంగానే నవంబర్ 29 న దీక్షా దివస్ నిర్వహించుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి దీక్షా దివస్ ఒక మలుపు తిప్పిందని,ఇది చరిత్ర లో లిఖించదగిన విషయం అన్నారు.తెలంగాణ లో ఏ చరిత్రకారుడు చరిత్ర రాయాలన్నా ఈ సంఘటనను మినహాయించి ఒక అక్షరం రాయలేరన్నారు.ఆనాడు కెసిఆర్ పార్లమెంట్ సభ్యులుగా ఉండి 2006 లో తెలంగాణ పై ప్రజల అభిప్రాయం తెలుసుకుందామని తన పదవికి రాజీనామా చేసిండు కేసీఆర్ రాజీనామా చేసి,కరీంనగర్ గడ్డమీద పార్లమెంటు స్థానంలో రెండు లక్షల మెజారిటీతో గెలిచిన చరిత్ర కేసీఆర్ ది అని గుర్తు చేశారు.2008 లో తెలంగాణ కోసం16 మంది ఎమ్మెల్యే 4 ఎంపీలు,4 ఎమ్మెల్సీలు పదవులను రాజీనామా చేయడం జరిగిందని, తరువాత 2010 లో కూడా మళ్ళీ పదవులను త్యాగం చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నో అబద్దపు హామీలు,420 గ్యారంటీలూ మాటలు చెప్పి కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో ఏ వర్గాన్ని నమ్మించి గొంతు కోశారన్నారు.ఆనాటి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో మళ్లీ తెలంగాణలో మరో పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు.కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మరోసారి కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేయాలని కార్యకర్తకు సూచించారు.రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. రాబోయే నాలుగేళ్లు ప్రజల కోసం పోరాటం చేద్దాం.ప్రతి వేదికలో తెలంగాణ పక్షాన పోరాడుదాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, దాసరి ఉష,ఉప్పు రాజ్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హిందూ దేవాలయాల అభివృద్ధి ఏది..?

- రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం
- శ్రీశ్రీ శివానందస్వామి

పెద్దపల్లి,నవంబర్ 29(నినాదం న్యూస్):
రాష్ట్ర ప్రభుత్వం హిందూ దేవాలయాలను అభివృద్ధి చేయడం లేదని శ్రీశ్రీ శివానందస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం ఓదెల మండలం కనిగర్తి గ్రామంలో జోగులాంబ గద్వాల్ కొత్తకోట ధర్మశాస్త్ర పీఠాధిపతి శివానంద స్వామి చేతుల మీదుగా,హిందూ సామ్రాట్ శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ తో కలిసి ఓదెల మల్లికార్జున స్వామి గుడిని సందర్శించారు.గుడి దర్శన అనంతరం గుడి పరిసరాలను పరిశీలించిన శివానంద స్వామి గుడి అభివృద్ధిపై ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.గుడిలో కుంభాభిషేకం చెయ్యాల ని,అలాగే గుడి అభివృద్ధి,గుడి పరిసరాల విషయంలో పలు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు,కారెంగుల శ్రీనివాస్,కుమారస్వామి,ఇ.అనిల్ రావు.కొమురయ్య,రాజేంద్రప్రసాద్, దాత రాకేశ్,కారెంగుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడానికే రైతు పండగ

- చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు
- చిన్నకల్వల పిఎసిఎస్ పరిధి లో 75 శాతం రుణమాఫీ, 42353 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

సుల్తానాబాద్, నవంబర్ 29 (నినాదం న్యూస్):
రైతులకు వ్యవసాయ సాగుపై అవగాహన కల్పిం చి,రైతును రాజు చేయడమే కోసం ప్రభుత్వం రైతు పం డుగ నిర్వహిస్తుందని చిన్నకల్వల సింగిల్ విం డో చైర్మన్ దేవరనేని మోహన్ రావు రైతులకు పి లుపు నిచ్చారు.శుక్రవారం సుల్తానాబాద్ మండ లం చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యం లో రైతు పండుగ కార్యక్రమా న్ని సింగిల్ విండో చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా ని ర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నకల్వల పిఎసిఎస్ పరిధిలో రైతులకు 75 శా తం రుణ మాఫీ జరిగిందని,తిరిగి రుణాలు అంద జేశామని అ న్నారు.అలాగే సంఘం పరిధిలోని 9 గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్ద పల్లిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు ప్రారంభించారని అన్నారు.వివిధ కేంద్రాలలో 42, 353 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి,రైతుల బ్యాంకు ఖాతాలోకి రూపాయలు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన క్వింటాలుకు 5వందల రూపాయల బోనస్ కూడా జమ చేయడం జరిగిందని అన్నారు.రైతు పండ గను పురస్కరించుకొని పిఎసిఎస్ తరపున, ము ఖ్యమంత్రి,ఎమ్మెల్యే,రైతులకుశుభాకాంక్షలు తెలిపారు.

రూ.90 వేలు బోనస్ రావడం ఆనందంగా ఉంది....
పొలవేణి రామస్వామి. దేవుని పల్లె.. సుల్తానాబాద్ మండలం...
దాదాపు ఏడున్నర ఎకరాలలో బిపిటి 5204 స న్నారకం సాగు చేశా,90 వేల బోనస్ వచ్చింది. అ లాగే 1 లక్ష 94 వేల రుణమాఫీ జరిగింది.రుణ మాఫీ జరగడం,బోనస్ రావడం నాకు చాలా సం తోషంగా ఉందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

డి డాన్స్ కాంపిటీషన్ ఛాంపియన్ జాను లిరిని సన్మానించిన హరిప్రసాద్

గోదావరిఖని నవంబర్ 29 (నినాదం న్యూస్):
గురువారం నిర్వహించిన ఈటీవీ డి డాన్స్ కాంపిటీషన్లో ఛాంపియన్షిప్ కైవసం చేసుకుని మొట్టమొదటిసారిగా సొంత నియోజకవర్గమైన రామగుండం ప్రాంతానికి విచ్చేసిన, డి ఛాంపియన్ జానులిరి ని రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇదునూరి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ హరిప్రసాద్ మాట్లాడుతూ జానులిరి నిరుపేద కుటుంబం నుండి వచ్చి చిన్న వయసు నుండి ఎంతో కష్టపడి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, కళా రంగంలో ఒక మంచి స్థానంలో ఉండడం ఎంతో అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో జానులిరి మంచి స్థానంలో ఉండాలని హరి ప్రసాద్ అన్నారు.

సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గీతా జయంతి ఉత్సవాలు

మంథని టౌన్ నవంబర్ 29 (నినాదం న్యూస్):
మంథని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీ భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి పాల్గొని విజేతలైనవిద్యార్థిని ,విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సనాతన ధర్మ గీత ప్రచార సమితి ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాలనుపురస్కరించుకొని జాతీయ స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల లక్ష్మి సమ్మయ్య , శిశుమందిర్ స్కూల్ అధ్యాపకులు నాంపల్లి సంధ్య ,గుర్రాల శిరీష ,జంగం రజిత , కృష్ణవేణి, శిశు మందిర్,కాకతీయ ,ప్రభుత్వ ,గురుకుల పాఠశాల కు చెందినవిద్యార్థినీ ,విద్యార్థులు, ఉపాధ్యాయులు,కమిటీ మెంబర్లు ,విశ్వహిందూ పరిషత్ సనాతన ధర్మ గీత ప్రచార సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

శిలేశ్వర సిద్ధేశ్వర ఆలయంలో అఖండ రుద్రాభిషేకం

మంథని టౌన్ నవంబర్ 29 (నినాదం న్యూస్) :
మంథని పట్టణంలోనిశ్రీశిలేశ్వర-సిద్ధేశ్వర ఆలయ సముదాయం లో శుక్రవారం ఉదయం అఖండ రుద్రాభిషేకం కార్యక్రమాన్ని ప్రారంభించారు.లోకకల్యాణార్థం కార్తీక మాసశివరాత్రి రోజువారీ రుద్రాభిషేకం 3 సంవత్సరాల 9 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా 24 గంటల పాటు అఖండ రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నట్లునిర్వాహకులు తెలిపారు.అందరికీ మంచి జరగాలని రుద్రాభిషేకాన్ని రోజువారీగా చేయడం అనే ప్రధాన లక్ష్యంతో, "నిత్యం రుద్రాభిషేకం" అనే నిరాడంబరమైన కార్యక్రమాన్ని 13 ఫిబ్రవరి 2021న ప్రయోగాత్మకంగా మంథనిలోని శీలేశ్వర, సిద్ధేశ్వరదేవాలయాలలో, ఒక సంవత్సరం కొరకు ప్రారంభించబడింది. కానీ భగవంతుని దయతో ఈ కార్యక్రమం అప్పటి నుండి విరామం లేకుండా కొనసాగుతూ అతి త్వరలో నాలుగు సంవత్సరాలు పూర్తికానున్నట్లు నిర్వాహకులు తెలి పారు. ప్రస్తుత పవిత్ర కార్తీక మాసాన్ని కూడా ఒక శుభ సందర్భం గా పరిగణిస్తూ, కార్తీక మాస శివరాత్రి నాడు ఆలయ సముదాయంలోని శీలేశ్వర సిద్ధేశ్వర ఆలయంలో "అఖండ రుద్రాభిషేకం" నిర్వహించాలని సంకల్పించబడిం దన్నారు. ఈ కార్యక్రమంలో 6 బ్యాచ్‌లలో 24 మంది ఋత్విక్కులు, 24 గంటల పాటు శ్రీరుద్రం పఠిస్తూ, తదనుగుణంగా అభిషేకం చేస్తారు. మరుసటి రోజు, శనివారం ఉదయం 24 మంది ఋత్విక్కులు కలిసి గంట పాటు పఠిస్తూ అభిషేకం, తర్వాత ప్రసాదం అందజేయనున్నట్లు చెప్పారు

మూసీ ప్రక్షాళనకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఇజ్రాయెల్ సంసిద్ధత వ్యక్తం పట్ల ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. సచివాలయంలో తనను కలిసిన ఆ దేశపు రాయభారి రువెన్ అజర్ కు ఆయన ఈమేరకు కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణాకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. డిఫెన్స్, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాడునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. 200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, శిక్షణనిచ్చే వారికి అత్యాధునిక శిక్షణ (ట్రెయినింగ్ టు ట్రెయినర్స్) లో మద్ధతు ఇవ్వాలని ఆయన కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసామని ఇజ్రాయెల్ దేశం ఏ పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని సూచించారు. డిఫెన్స్, ఏరో స్పేస్ లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరించుకోవాలన్ని ఇజ్రాయెల్ రాయభారి ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం పలికారు. భేటీలో ఇండో ఇజ్రాయెల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కెన్ ఉదయ కుమార్, డైరెక్టర్ డా. రాధాకృష్ణ, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఐటీ సలహాదారు సాయికృష్ణలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయ

ఖమ్మం,నవంబర్ 29(,నినాదం న్యూస్): జిల్లా కలెక్టర్ ముజముల్ల ఖాన్ ను మర్యాదపూర్వకంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు రాగ మయ కలిశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ని కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు.

ప్రజా ఆకాంక్షను నెరవేర్చడమే లక్ష్యం

- ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తాం
- ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిని కొనసాగిస్తున్నాం
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి, (నినాదం): రాష్ట్రంలో ప్రజా ఆకాంక్షకు అను గుణంగా ముందుకెళ్తూ ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీలను అమలు చేయ డానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సర ఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిరం తరం చేస్తూనే ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేకమంది అమరులయ్యారని, తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన లేవనెత్తిన గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడిన అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి సమ్మక్క సారలమ్మ సన్నిధి నుండి పాదయాత్ర ప్రారంభించిన సమయంలో జిల్లాకు ఇచ్చిన హామీల నెరవేర్చుతున్నారని అన్నారు. ప్రజల కోరిక మేరకు మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేశారని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కోరడంతోనే కేంద్ర ప్రభుత్వం యూనిస్కో గుర్తింపు పొందిన రామప్పకు 73 కోట్ల రూపాయలు కేటాయించిందని, ఆ నిధులతో రామప్పలో ఐలాండ్ నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో 52 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియామకం చేయడం జరిగిందని, ములుగు జిల్లాలోనే 176 మందికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు కేటాయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజులలోనే జిల్లా కేంద్రంలో మూడు కోట్ల రూపాయలతో బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించడం జరిగిందని, రానున్న రోజులలో ములుగు మున్సిపాలిటీగా ఏర్పాటు కానున్నదని అన్నారు. జిల్లా అధికారుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.

కన్నుల పండుగగా విజయోత్సవ ర్యాలీ...

ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ కన్నుల పండుగ కొనసాగింది. రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ర్యాలీని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి డ్వాక్రా మహిళలు, వైద్య శాఖకు చెందిన అధికారులు, జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు పొందిన సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా, ప్రభుత్వ కళాశాల నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కళాకారులు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కళా ప్రదర్శన చేయడం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఆర్డీవో వెంకటేష్, డిపిఆర్ఓ రఫిక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తూల రవి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డలకు పెద్దపీట

పశ్చిమ ఎంఎల్ఏ నాయిని - మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్) : ఆడ బిడ్డల ఆర్థిక స్వావలంబన కోసం ప్రజా ప్రభు త్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్‌ను కాజీపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా శుక్రవారం జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడేతో కలిసి నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. మహిళలతో సరదాగా ముచ్చ ట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు రూ. 500లకే వంట గ్యాస్, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో దిగ్విజయంగా కొనసాగుతోందన్నారు. మహిళల మౌళిక వసతుల కల్పనలో ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలి

కమిషనర్‌కు గిరిజన సంఘాల వినతి

హైదరాబాద్ (నినాదం) : గిరిజన సంక్షేమ శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని గిరిజన శాఖ కమిషనర్ కు లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వర్కింగ్ ప్రెసి డెంట్ జాటోత్ కిషన్ నాయక్, రాష్ట్ర అధ్య క్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ గురుకులంలో 451 మంది బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగులు, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1804 మంది కాంట్రాక్టు ఉపాధ్యా యులు 25 సంవత్సరాల నుంచి విధులను నిర్వహిస్తున్న రెగ్యులర్ చేయలేదని అన్నారు. రెగ్యులర్ అయ్యే వరకు టైం స్కేల్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన గురుకుల బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగులకు 12 నెలల జీతం ఇప్పించుటకై గిరిజన కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన గురుకులంలో కళాశాల, పాఠశాలలో ఉద్యోగం చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులకు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అవుట్సోర్సింగ్, స్విపింగ్ శానిటేషన్, క్యాటరింగ్ టెండర్ విధా నాన్ని పూర్తిగా రద్దుచేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంటిజెన్సీ వర్కర్, దినసరి ఉద్యోగులకు వేత నాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నా రు. నాలుగవ తరగతి ఉద్యోగులకు 50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రతి కుటుం బానికి హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులం బోదినేతర సంఘం నాయకులు డిఎస్ వెంకన్న హుస్సేన్ నాయక్ ప్రసంగి, ధనుంజయ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పుష్ప-2 నుంచి

పీలింగ్స్ సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్, పాన్ ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంఛైజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ మరోసారి టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో వరుస అప్‌డేట్‌లను ఇస్తుంది చిత్రబృందం. ఈ మూవీ నుంచి ఇప్పటికే ట్రైలర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మరో సాంగ్‌ను అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి పీలింగ్స్ అనే పాట ప్రోమోను పుష్ప టీమ్ తాజాగా విడుదల చేసింది. కొచ్చిలో జరిగిన మూవీ ఈవెంట్‌లో అల్లు అర్జున్ ఈ పాట గురించి అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ప్రోమోను వదిలారు. ఈ పాటలోని పల్లవి లిరిక్స్‌కు సంబంధించి అన్ని భాషల్లోనూ మలయాళంలోనే ఉండనున్నాయి. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ ప్రోమోను మీరు చూసేయండి.

బిజీగా మారిన త్రిష

సినిమా నినాదం

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాము యార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్. ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుం డటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.

అవును వచ్చే నెలలోనే నా పెళ్లి : కీర్తి సురేష్

గత కొంత కాలంగా జరుగుతున్న పెళ్లి ప్రచారంపై అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ తాజాగా స్పందించారు. ఆ వార్తలను నిజం చేస్తూ.. వచ్చే నెలలో తన బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడనున్నట్లు స్పష్టం చేశారు.కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తి సురేశ్ సందర్శించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల కీర్తి సురేశ్ మాట్లాడారు. ఈ మేరకు పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు. గోవాలో తన పెళ్లి జరగనున్నట్లు ప్రకటించారు. అందుకే స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఇక రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 11, 12 తెదీల్లో గ్రాండ్ వెడ్డింగ్ జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు సమాచారం.

గేమ్ ఛేంజర్ నుంచి

నాలుగో పాట, ట్రైలర్ ప్లాన్ అదుర్స్

స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనుండగా.. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది శంకర్ టీం. గేమ్‌ఛేంజర్ నుంచి తాజాగా లాంచ్ చేసిన మూడో సాంగ్ నానా హైరానా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ కలర్‌ఫుల్‌గా సాగుతూ విజువల్ ట్రీట్ పక్కా అని చెబుతోంది. మరోవైపు ఇప్పటికే రిలీజ్ చేసిన రా మచ్చ, జరగండి జరగండి సాంగ్‌కు నెట్టింట మంచి స్పందన వస్తోంది. అప్పుడే నాలుగో పాట విడుదలతోపాటు ట్రైలర్ అప్‌డేట్‌కు సంబంధించిన వార్త అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం నాలుగో సింగిల్ డిసెంబర్ రెండోవారంలో రాబోతుంది. జనవరి మొదటివారంలో ట్రైలర్‌ను లాంచ్ చేయబోతున్నారు. నాలుగో పాట రాంచరణ్, అంజలి కాంబినేషన్‌లో వచ్చే మెలోడీ సాంగ్ అని తెలుస్తుండగా.. ఇది ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో రాబోతుందట. అయితే మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తుండగా..ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

వరుణ్‌తో కలిసి స్టెప్పులేసిన సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్.. హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో సామ్‌కు జోడీగా బాలీవుడ్ స్టార్ నటుడు వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. తాజాగా చిత్రబృందం సిటాడెల్ సక్సెస్ పార్టీని గత రాత్రి ముంబైలో ఘనంగా నిర్వహించింది. ఈ పార్టీలో సామ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వరుణ్ ధావన్ నటిస్తున్న 'బేబీ జాన్' చిత్రం నుంచి ఇటీవలే విడుదలైన 'నైన్ మాటక్క' అనే పాటకు సామ్ కాలు కదిపింది. వరుణ్‌తో కలిసి ఎంతో ఉత్సాహంగా స్టెప్పులేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇక అదే సమయంలో సక్సెస్ పార్టీకి సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా సమంత ఇన్‌స్టా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి.

రెడీ ఫర్ యాక్షన్

మోక్షజ్ఞ నయా లుక్...

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞను గ్రాండ్‌గా లాంచ్ చేస్తున్నాడని తెలిసిందే. అంటూ ఇప్పటికే మోక్షజ్ఞ జీన్స్ అండ్ బ్లాక్ హూడీ వేసుకొని సూపర్ చామింగ్ లుక్‌లో నడుచు కుంటూ వెళ్తున్న ప్రీ లుక్ షేర్ చేయగా.. మోక్షజ్ఞను ప్రశాంత్ వర్మ ఎలా చూపించబోతున్నాడో హింట్ ఇచ్చేస్తూ.. రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత మరో క్రేజీ లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. థిక్ హెయిర్ గెటప్‌లో మ్యాచింగ్ మీసం, గడ్డంతో సూపర్ కూల్‌గా కనిపిస్తూ యాక్షన్‌కు రెడీ అంటూ చెప్పకనే చెబుతున్నాడు మోక్షజ్ఞ. ఈ స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తూ అభిమానులు, నందమూరి ఫాలోవర్లలో సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో రాబోతున్న ఈ సినిమాలో..డైరెక్టర్ ఇంతకీ మోక్షజ్ఞ కోసం ఎలాంటి సీన్లు రెడీ చేశాడు.. సిల్వర్ స్క్రీన్‌పై ఈ అప్‌కమింగ్ యాక్టర్‌తో ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుం టున్నారు సినీ జనాలు. మైథలాజికల్ కాన్సెప్ట్‌తో సినిమా రాబోతుం దని వార్తలు వస్తుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నట్టు సమాచారం. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారట.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741